


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 27 జనవరి 2024 | 16 పేజీలు


# మువ్వన్నెల రెపరెపలు



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రాల్లో కలెక్టర్‌లు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్లు మాట్లాడుతూ.. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే ఆయా పార్టీల కార్యాలయాల్లో జిల్లా అధ్యక్షులు జాతీయ జండాను ఆవిష్కరించారు.

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు
- ఉత్తమ అధికారులకు అవార్డులు అందజేత

కరీంనగర్



జగిత్యాల..



పెద్దపల్లి..



సిరిసిల్ల..



వివరాలు లోపల పేజీలో...

# కరీంనగర్ నుండే బీజేపీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం

- 28న 20వేల మందితో బీజేపీ కార్యకర్తల సమ్మేళనం
- హాజరుకానున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- కాషాయ కార్యకర్తలంతా హాజరై విజయవంతం చేయండి
- వచ్చే నెల 5 నుండి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గ్రామాల వారీగా పాదయాత్ర
- 20 రోజుల్లో అన్ని మండలాల్లో పర్యటిస్తా గవర్నర్ వ్యవస్థను కించపర్చిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదే
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్



2లో...

# నా కూతురి వివాహం జరుగుతుండగా.. మరోపక్క నాపై అవిశ్వాస తీర్మాణం పెడుతావా..?



2లో...

- ప్రేమకు భయపడుతాను.. తాటకు చప్పుళ్లకు భయపడను
- జమ్మికుంట అభివృద్దే నా లక్ష్యం... జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు

# జిల్లను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తాం

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల 26, ప్రభాతవార్త:** జిల్లా ను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తాం అని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం సమీకృత కార్యలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను కలెక్టర్ అనురాగ్ జయంతి అవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పథకాలు సంక్షేమ పథకాలు పకడ్బందిగా అములు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన 1లక్ష 92వేల 544 కంప్యూటరీకరించడం జరిగిందని అన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘనలు లేకుండా శాసన సభ ఎన్నికలను స్వేచ్ఛయిత ప్రశ్శాంత వాతవరణంలో పారదర్శకంగా జిల్లాలో నిర్వహించుకున్నాం ఓటరు చైతన్య కార్యక్రమాలు ప్రభావతం నిర్వహించడంతో సిరిసిల్ల నియోజకవర్గంలో 77శాతం, వేములవాడ నియోజకవర్గంలో 78.42 శాతం ఓటింగ్ నమోదైంది. జిల్లాలో వేములవాడ, సిరిసిల్ల డిపో పరిధిలో 20లక్షల 5వేల జీరో టికెట్లపై మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారు. అలాగే రాజీవ్ ఆరోగ్య పథకం కింద వైద్య సహాయన్ని 5లక్షల నుండి 10లక్షల రుపాయల వరకు పెంచడం జరిగిందని అన్నారు.

**సంస్థగత ప్రసవాలు పెంపు ..** జిల్లాలోని ప్రభుత్వ జనరల్ అసుపత్రి ఏరియా ఆసుపత్రితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో సంస్థాగత ప్రసావాల సంఖ్య 80శాతం పైగా పెంచాలన్న లక్ష్యంతో మిషన్ 80పైలట్ ప్రాజెక్టుగా చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో 54 శాతం మాత్రమే ప్రసవాలు జరగగా వైద్యరోగ్య సిబ్బంది కృషితో డిసెంబర్ 2023 మాసంలో 80శాతం లక్ష్యాన్ని చేరుకుందని అన్నారు. జిల్లాలో 7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వ అందించే ఎన్క్వాస్ సర్టిఫికేట్ లభించిందని అన్నారు. మౌళిక సదుపాయాలకు మరింత పెంపొందించిన పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందే సౌలభ్యం కలుగుతుందని అన్నారు .

**పల్లెల సమగ్రాభివృద్ధి** పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పల్లెల్లో మౌళిక సదుపాయాల కల్పన అభివృద్ధికి కార్యక్రమాలతో పాటు గ్రామలలో పరిశుభ్రత పచ్చదనం పెంపుకు ప్రభుత్వం ప్రణాళికబద్దంగా కృషి చేస్తుందని అన్నారు. పారిశుద్ధ్య విభాగంలో జిల్లాకు 5 స్టార్ రేటింగ్ లభించిందని అన్నారు.

**కార్మక,దార్మిక క్షేత్రల అభివృద్ధి..** కార్మిక క్షేత్రమైన జిల్లా కేంద్రం సిరిసిల్లతో పాటు దక్షిణ కాశిగా పేరుగాంచిన ధార్మిక క్షేత్రం వేములవాడ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆధ్యాత్మిక పట్టణం వేములవాడ తీర్చిదిద్దేందకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సిరిసిల్ల పట్టణం ఓడిఎఫ్ ప్లస్ప్లస్ పట్టణంగా జాతీయ స్థాయిలో దృవికరించబడిందని అన్నారు. వేములవాడ లో మార్చిలో జరిగే మహాశివరాత్రి వేడుకలను భక్తులను మెచ్చేలా నేత్రపర్వంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కరానికి ప్రాధాన్యం ..** ప్రజా సమస్యల పరిష్కరినికి అత్యంత ప్రాముఖ్యతనిస్తున్న ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్‌లో ని మహాత్మ జ్యోతి బాపూలే ప్రజా భవన్‌లో ప్రతి మంగళ, శుక్రవారల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శాంతి సామరస్యం వెల్లివిరిసిన సమాజంలో మాత్రమే వికాసం సాధ్యమవుతుందని ప్రభుత్వం గట్టిగా నమ్ముతుందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీలేకుండా జిల్లాలో పోలీస్ యంత్రంగం ముందుకు సాగుతుందని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని రంగాలల్లో ధార్మిక కార్మిక కర్షక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు జిల్లా యంత్రంగం కృషి చేస్తుందని అన్నారు. పోలీస్ యంత్రంగం, రెవెన్యూ శాఖ అధికారులకు ప్రశంస పత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, అదనపు కలెక్టర్ గౌతమి, ట్రెయిని ఐపిఎస్ రాహుల్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా వివిధ శాఖల ద్వారా సేవలు

**- 7.8 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం**

**- పేదలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ ఆరోగ్య శ్రీ పరిమితి 10లక్షలకు పెంపు**

**- ప్రజా పాలన ద్వారా గ్యారెంటీ పథకాలకు 2.4లక్షల దరఖాస్తుల స్వీకరణ**

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి సందేశం ఇచ్చిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా జిల్లా ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిస్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి, జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లాకలెక్టర్ తన సందేశం ఇచ్చారు. మహిళలు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచితంగాప్రయాణం చేసేలా ప్రభుత్వం ప్రారంభించిన మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 7.8లక్షల మంది మహిళలు జీరో టికెట్‌తో ప్రయాణం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 5లక్షల నుంచి 10లక్షలకు పెంచిందని, పరిమితి పెంచిన తరువాత ఇప్పటి వరకు మన జిల్లాలో ఆరోగ్యశ్రీ ద్వారా దాదాపు 1399 మదంఇ ఉపయోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, గృహజ్యోతి పథకాల అమలుకు దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రత్యేకంగా డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా జిల్లాలో నిర్వహించి, 2.4లక్షల దరఖాస్తులను స్వీకరించి, దరఖాస్తులన్నింటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం త్వరలో గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

**ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉదయం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆలరించాయి. అనంతరం స్వాతంత్ర సమరయోధులను గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేతో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం కలెక్టర్ ఉత్తమ విధులు నిర్వహించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

**19కోట్ల 25లక్షల రుణాలు పంపిణీ...** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో 181 స్వశక్తి సంఘాలకు 14కోట్ల 47లక్షల 54వేల మెప్మా ద్వారా మరో 53స్వశక్తి సంఘాలకు 4కోట్ల 78లక్షల బ్యాంక్ లికేంజీ రుణాలను పంపిణీ చేయడం జరిగిందని, అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య, ఆరోగ్య శాఖ, వ్యవసాయ ఉద్యానవన శాఖ, పోషణ అభియాన్‌పై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ డి.హేమంత్ కుమార్, డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాంప్రసాద్ లాల్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, పెద్దపల్లి ఆర్డీఓ సిహెచ్.మధుమోహన్, మంథణి ఆర్డీఓ హనుమ నాయక్, ఎసిపిలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు, వివిధ శాఖల సిబ్బంది తదితరులున్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**అన్నివర్గాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి**

**75వ భారత గణతంత్ర దినోత్సవంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పేర్కొన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జగిత్యాల ఐడివోసిలో ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మహాత్మ గాంధీజి, డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. తదుపరి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మనందరికి పండుగ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. భారతదేశాన్ని గౌరవ బారత రత్న డా.బిఆర్ అంబేద్కర్ సారధ్యంలో రాయబడిన భారత రాజ్యాంగం 26 జనవరి 1950న అమలులోకి వచ్చింది. దీంతో ప్రజలకు అందుబాటులో ఉండే పాలనకి శ్రీకారం చుట్టబడింది. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లాలో 383 గ్రామ పంచాయతీలు, 5 మున్సిపాలిటీలులో 134 వార్డులలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగింది. దీనిలో భాగంగా 190 టీమ్స్, 3,502 కౌంటర్లు ఏర్పాటు చేసి 3,35,781 అప్లికేషన్‌లు స్వీకరించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే 2,10,872 హౌస్ ఓల్డర్స్ అప్లికేషన్స్ స్వీకరించడం జరిగింది. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ, అన్ని మున్సిపల్ వార్డులలో స్పెషల్ కౌంటర్స్ ఏర్పాటు చేసి ఇతర సమస్యలు ముఖ్యంగా రేషన్‌కార్డులు కోసం 62,305 అప్లికేషన్ ప్రజలు నుండి ధరఖాస్తు స్వీకరించడం జరిగింది. అందరి ఆడబిడ్డలను మహాలక్ష్మిగా భావించి వారి స్వేచ్ఛకై, ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటల్లోపే 6 గ్యారంటీ పథకాలలో మొదటి గ్యారంటీ పథకమైన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ఆడపిల్లలకు ట్రాన్స్‌జెండర్స్‌కు ఆర్టీసి బస్సులలో ఉచితప్రయాణ పథకాన్ని డిసెంబర్ 9,2023 న ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ఉచిత ఆర్టీసి బస్సుల ప్రయాణం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 13,10,000 మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నారన్నారు. మహిళా ప్రయాణికుల సంఖ్య పెరగడం వలన, ప్రతిరోజూ ఆర్టీసి ఆదాయం సుమారు 40 లక్షల నుండి 52 లక్షలకు పెరిగింది. అదే విధంగా మహాలక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు ప్రతినెల 2500 ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని అన్నారు. 500 లకే గ్యాస్ సిలిండర్ అందించడం జరిగుతుందని, ఈ పథకాన్ని త్వరలోనే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. 5 లక్షల ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. ఆరోగ్యశ్రీ కింద 1822 శస్త్ర చిక్సితలు అందించడం, దీనికోసం ఇప్పటి వరకు సుమారుగా 4 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఇప్పటి వరకు జిల్లాలో యాసంగి కాలంలో 1,54,562 మంది చిన్న, సన్నకారు రైతుల ఖాతాలలో నేరుగా 69.18 కోట్లు రూపాయల జమ చేయడం జరిగింది. ఈ ప్రక్రియ కొనసాగుతుంది. 2 లక్షల రూపాయల రుణమాఫీకి సంబంధించి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఈ పథకం కింద మరో లక్ష రూపాయలు అదనంగా సాయం అందించడం జరుగుతుంది. వృద్దులకు 4 వేల పెన్షన్, దివ్యాంగులకు 5 వేల పెన్షన్ త్వరలోనే అందించడం జరుగుతుందని అన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోబడుతుందని అన్నారు. అనంతరం ఐడివోసిలో ఏర్పాటు చేసిన పలు శాఖల ఎగ్జిబిషన్ స్టాళ్లను కలెక్టర్ అదనపు కలెక్టర్లు సందర్శించారు. ఇందులో పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, పట్టణ పేదరిక నిర్మూలన, మహిళాశిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణాసంస్థ, అక్షయ్, ఇండియన్, ఉద్యానవనం, పట్టు పరిశ్రమశాఖ, పశు సంవర్థక శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖల స్టాళ్లను పరిశీలించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వసంత, శాసనమండలి సభ్యులు టి.జీవన్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, అదనపు కలెక్టర్లు, బిఎస్ లత, దివాకర్, జిల్లాలోని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ నుండే బీజేపీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం

మొదటి పేజి తురువాయి..

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని కరీంనగర్ నుండే పూరించబోతున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఎస్సారార్ కళాశాలకు విచ్చేసిన బండి సంజయ్ ఆదివారం అమిత్ షా ముఖ్య అతిధిగా హాజరయ్యే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. కేంద్ర హోంమంత్రి రాకను పురస్కరించుకొని పార్టీ నాయకులతోపాటు జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగంతోనూ చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 28న కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో 10 నుండి 20 వేల మంది బీజేపీ కార్యకర్తలతో పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించబోతున్నామన్నారు. ఈ సమ్మేళానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణకు వస్తున్నారని, మూడు క్లస్టర్ మీటింగుల్లో పాల్గొంటారిన, ఎలక్షన్ మేనేజ్మెంట్ మీటింగ్‌లో పాల్గొంటారని, వీటితో పాటు చారిత్రక కట్టడాలను సందర్శిస్తారని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళుతున్నామని, కేంద్ర ప్రభుత్వం ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చింది, ఏయే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందనే అంశంపై పూర్తి వివరాలను గ్రామాల వారీగా వివరిస్తామని అన్నారు. ఫిబ్రవరి 5 నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో యాత్ర ప్రారంభిస్తున్నానని, గ్రామాల్లో పాదయాత్ర చేస్తానని, సమయాభావాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్లేటప్పుడు మాత్రం వెహికల్‌తో వెళతానని, దాదాపు 20 రోజులపాటు యాత్ర కొనసాగిస్తానని, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీల్లో పాదయాత్ర చేసి ప్రజలను కలుస్తానని, కేంద్రం చేసిన కార్యక్రమాలను ఇంటింటికి వివరిస్తానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీనే ప్రజలు రద్దు చేశారని, గవర్నర్ వ్యవస్థను అవమానపర్చిన మూర్ఖత్వపు పార్టీ బీఆర్ఎస్ అని, ఒక మహిళా గవర్నర్‌ను అసెంబ్లీలో మాట్లాడనీయకుండా అవమానించారని, గవర్నర్ పర్యటనలకు ప్రోటోకాల్ పాటించలేదని, అధికారలుకు కూడా గవర్నర్ వద్దకు వెళ్లనీయలేదని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దీ మూడో స్థానమే అని, ఇంకా గుండా గిరి చేస్తామని, ఇష్టమొచ్చినట్లు మాట్లాడతామంటే ప్రజలు బీఆర్ఎస్ నేతలపై తిరుగుబాటు చేస్తారు జాగ్రత్త అని హితవుపలికారు.

# నా కూతురి వివాహం జరుగుతుండగా.. మరోపక్క నాపై ఆవిశ్వాస తీర్మాణం పెడుతావా...?

మొదటి పేజి తురువాయి..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాజకీయంగా ప్రజలకు సేవలు చేసి, పదవులు సాధించాలే తప్ప.. కుట్రలు, కుతంత్రాలతో పదువులు సాధించలేరని.. ఆ రోజున నా కూతురి వివాహం పెళ్లిపీటలపై జరుగుతుండగా, మరోపక్క నాపై ఆవిశా వ్వస తీర్మాణాన్ని జిల్లా కేంద్రంలో ఇవ్వడం నైతికమా...? అనైతికమా.. అంటూ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు భావోద్వేగానికి గురైయ్యారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో జెండా వందనం అనంతరం చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, తన కౌన్సిలర్లతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రాజకీయాలలో ఎన్నో పదువులకు వన్నె తెచ్చానని, మున్సిపల్ చైర్మన్‌గా నాలుగు సంవత్సరాలుగా పాలకవర్గం చేస్తున్న అభివృద్ధి పట్టణ ప్రజలకు వాళ్ల కళ్ల ముందే కనిపిస్తున్నదని, అలాంటిది తోటి కౌన్సిలర్లకు చేసిన కాంట్రాక్ట్ బిల్లులు ఇప్పిస్తానని సంతకాలు తీసుకుని, వక్రమార్గంలో 23వవార్డు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య ఆవిశ్వాసానికి ఒడిగట్టడం సరైంది కాదన్నారు. నేను ప్రేమకు ప్రాణమిస్తాను.. భయపడుతాను.. బెదిరింపులకు భయపడేవాడిని కాదని, మీ తాటకు చప్పుళ్లకు వెనుకడుగు వెయ్యనని, జమ్మికుంట ప్రజల ఆశీస్సులు ఉన్నంత కాలం రాజకీయాలలో కొనసాగుతానని రాజేశ్వర్‌రావు స్పష్టం చేసారు. నన్ను ఓడించే సత్తా నీకు ఉంటే.. నా మీద పోటీ చేసి గెలువాలని, వెన్నుపోటు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని రాజేశ్వర్‌రావు అన్నారు. 25రోజులు కుటుంబాలను విడిచి ఆరుబయట ఉండడం బాధకరమనిపించిందన్నారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, వైస్ చైర్మన్ దేశిని స్వప్న, నా తోటి కౌన్సిలర్లు నాకు అండగా నిలవడం వల్లనే నేను వెన్నుపోటు కుట్రలకు బలికాకుండా నిలువగలిగానని, శాసనసభ్యులు కౌశిక్‌రెడ్డి మున్సిపాలిటీకి అండగా నిలిచి ప్రజల అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయనిచ్చిన భరోసా మాకెంతో ధైర్యాన్నిచ్చిందన్నారు. కౌన్సిలర్ మల్లయ్యకు నన్ను పదవిచిత్తున్ని చేయాలనే ధైర్యం ఉంటే.. నీ 23వ వార్డులో నేను కౌన్సిలర్‌గా పోటీచేస్తా.. నీవు తిరిగి నాపై పోటి చేయ్.. అంటూ సవాల్ విసిరారు. ఎవరి రాజకీయ బెదిరింపులకు, రాజకీయ ఎత్తుగడలకు జమ్మికుంట పట్టణ అభివృద్ధి ఆగదని, వారి సంక్షేమమే.. ద్యేయంగా జమ్మికుంటను జిల్లాకే తలమానికంగా తీర్చిదిద్దుతామని రాజేశ్వర్‌రావు స్పష్టం చేసారు. వైస్ చైర్మన్ దేశిని స వ్వప్న కోటి మాట్లాడుతూ రాజకీయాలలో కుట్రలు, కుతంత్రాలు తమకు తెలియదని, తమకు ఓటేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉండడం వారి అభివృద్ధికి పాటుపడడం తమ ధ్యేయమన్నారు. తమ మున్సిపాలిటీలో అభివృద్దే ద్యేయంగా ముందుకు సాగుతున్నామని, అందరి సహాకారాలతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజలకు అందేవిధంగా చర్యలు తీసుకుంటామని చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ స్వప్నలు స్పష్టం చేసారు. తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి, తోటి కౌన్సిలర్లకు, పట్టణ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆవిశ్వాసంలో నెగ్గిన మున్సిపల్ పాలకవర్గానికి బిఆర్ఎస్ పార్టీ నేతలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**
మండలంలోని అయా గ్రామాల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్, తహసీల్దార్ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలలో, గ్రామ పంచాయతి అవరణలో, ప్రాథమిక సహకార సంఘం అవరణలో జాతీయ జెండాను అవిష్కరించి జాతీయ గీతాన్ని ఆపించారు. అనంతరం స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, పీఏసీఎస్ చైర్మెన్లు, ఉపాధ్యాయులు, కార్యదర్శులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కల్లూర్‌లో వాలీబాల్ టోర్నమెంట్



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**
గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని సర్పంచ్ గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, తల్లిదండ్రులు నర్స వ్వ, నడ్పి గంగారంల జ్ఞాపకార్థంగా వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో జోగిన్‌పల్లి, ఫైడిమడుగు, నర్సరాజ్‌పూర్, కల్లూర్, మైతాపూర్, ఇరుజట్లు తలపడగా విజేతగా కల్లూర్, రన్నర్ మైతాపూర్ నిలిచాయి. అనంతరం సర్పంచ్ బహుమతులను అందజేశారు. అలాగే మోహన్‌రావుపేట గ్రామంలో ఐ లవ్ ఎంఆర్‌పేటి బోర్డును గ్రామ పంచాయతి పాలకవర్గం అమర్చగా యూత్ సభ్యులు, గ్రామస్తులు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సెల్ఫీలు దిగారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సుంకె రాకేష్, గ్రామ పంచాయతి పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్

**-విజేతలకు బహుమతులు అందజేసిన జువ్వాడి నర్సింగరావు**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
పట్టణంలోని మినీ స్టేడియంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ఫైనల్ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు విజేతలకు మెమోంటోస్ శుక్రవారం అందజేశారు. కాగా విన్నర్‌గా నోవా స్పోర్ట్స్ (చౌలమద్ది), రన్నర్‌గా బ్యాడ్ బాయ్స్ (మెట్‌పల్లి)లు నిలువగా వారికి ప్రజెంటేషన్, నగదు పారితోషకం అందజేశారు. ఈమేరకు జువ్వాడి మాట్లాడుతూ స్వర్గీయ మంత్రి, తన తండ్రియైన జువ్వాడి రత్నాకర్‌రావు పేరుపై క్రికెట్ టోర్నమెంట్ ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే స్టేడియం అభివృద్ధికి ప్రభుత్వంతో మాట్లాడి అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ జడ్పీటీసి జగపతిరెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజర్ పూదరి రాము, నాయకులు రాంప్రసాద్, సోమిడి శివ, దుర్గం శేఖర్, యామ రాజయ్య, మర్రి సహదేవ్, మార్గంగంగాధర్, భరత్, వంశీ, అల్‌రౌండర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



## 30 తులాల బంగారు ఆభరణాలు చోరీ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
30 తులాల బంగారు ఆభరణాలు, 40వేల నగదు ఎత్తుకెళ్లిన సంఘటన పట్టణంలోని స్థానిక స్వప్న కాలనీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్వప్న కాలనీకి చెందిన శివనాత్రి శోభరాణి ఇంటికి తాళం వేసి ఉండగా, గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి ఇంటి తాళాన్ని పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి, ఇంట్లో ఉన్న 30 తులాల బంగారు ఆభరణాలు, 40వేల నగదును, సిసి కెమరాలకు సంబంధించిన స్టోరేజీ చిప్‌ను ఎత్తుకెళ్లారని బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శివనాత్రి శోభరాణి చేతికి ఫిజియోథెరపి కోసం ఇంటికి తాళం వేసి బొమ్మకల్లోని ఆసుపత్రికి వెళ్లగా సంఘటన చోటు చేసుకుంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయేందర్ తెలిపారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు

**ముత్తారంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**



**ముత్తారం, ప్రభాతవార్త.**
75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ముత్తారం మండలంలో ఘనంగా జరిగాయి. శుక్రవారం మువ్వన్నెల జెండాలను ఎగురవేసి సంబురాలను జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.రాజేశ్వరీ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మధుసూదన్ రావు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వెలుగు కార్యాలయంలో ఏపిఎం పద్మ, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అమరేందర్ రావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎఓ చిందం శ్రీకాంత్, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతోపాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలుపాల్గొని మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు.

## ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులు



**ముత్తారం, ప్రభాతవార్త.**
75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా శుక్రవారం ముత్తారం తహశీల్దార్ బండి రాజేశ్వరీ, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మండలంలో వారు అందించిన సేవలకు గాను ఉత్తమ అధికారులుగా వారిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి ప్రశంసా పత్రాలను అందజేసి, అభినందనలను తెలిపారు. భవిష్యత్‌లో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. వారు ప్రశంసా పత్రాలు అందుకోవడం పట్ల మండలంలోని పలువురు అభినందించారు.

## పాఠశాలకు కంప్యూటర్ అందజేసిన పూర్వ విద్యార్థులు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు 75వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా అదే గ్రామానికి చెందిన 2003-04 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ. 20వేల విలువ గల కంప్యూటర్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కంప్యూటర్ ద్వారా విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధన చేయడం జరుగుతుందన్నారు.



## నేరాలు-దారుణాలు

## పాసిగామలో చోరీ



**వెల్గటూర్, ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని పాసిగామ గ్రామంలో గురువారం రాత్రి రెండు ఇండ్లల్లో చోరీ జరిగింది. కాగా దుండగులు నలిమెల చంద్రయ్య ఇంట్లో నుంచి రూ. 30 వేలు, వాసం సతీష్ ఇంట్లో నుంచి రూ. 70 వేలు నగదును దొంగిలించారు. ఇంటి యజమానులు రాత్రి పడుకున్న సమయంలో చప్పుడు కాకుండా ఇంట్లో చొరబడి ఈ దొంగతనాలకు పాల్పడినట్లు సమాచారం. కాగా అక్కడి స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రెండు ఇండ్లను పరిశీలించారు. జగిత్యాల నుంచి డాగ్ స్క్వాడ్స్‌తో వివరాలను సేకరించారు. కాగా రెండు ఇళ్లలో చోరీ జరగడంతో మండలంలోని ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. పోలీసులు రాత్రివేళల్లో నిఘాను పెంచాలని కోరుతున్నారు.

## ఎస్సారెస్పీ కాల్వలో పడి వృద్ధుడి మృతి



**ఎలిగేడు, ప్రభాతవార్త :**
ఎస్సారెస్పీ డి 86 ప్రధానకాల్వలో ప్రమాదశాత్తు కాలు జారిపడి ఓ వృద్ధుడు మృతిచెందిన మృతదేహం కొట్టుకుపోయి వచ్చిన ఘటన ఎలిగేడు మండలం ముప్పిరితోటలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై వెంకటకృష్ణ, బాధిత కుటుంబసభ్యులు తెలిపిన సమాచారం మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన పారుపల్లి నర్సింహులు(61)అనే మత్స్యకారుడు గురువారం సాయంత్రం ఎస్సారెస్పీ డి 86 ప్రధాన కాల్వలో చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు కారుజారి కాల్వలో పడి మునిగిపోయాడు. ఈత వచ్చిన కూడా కాల్వలో నీళ్ల ఉధృతికి కొట్టుకుపోయాడు. కుటుంబసభ్యులు కాల్వలో గాలించిన ఫలితం కాసరలేదు. వృద్ధుడి మృతదేహం కొట్టుకువచ్చి ఎలిగేడు మండలం ముప్పిరితోట వద్ద డి 86 ప్రధానకాల్వ యొక్క చిన్నకాల్వ 10 ఎల్‌లో తేలింది. శుక్రవారం గమనించిన రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య సత్యవతి, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు గురుమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అయోధ్య శ్రీరాముని దర్శనం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**
విశ్వహిందు ధర్మ పరిరక్షణ సమితి తెలంగాణ అధర్వర్యంలో మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో ఆయా మండలంలో అయోధ్య రాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా తీసుకెళ్లగా స్వామికి సమర్పించి అయోధ్య శ్రీరాముని దర్శించుకోని విశ్వహిందు ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు దొప్పల రమేష్, పరమేష్, పవన్, శివకుమార్‌లు తిరుగు ప్రయాణమయ్యారు.



## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో శుక్రవారం నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం పాఠశాలలోని భోజనశాలను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెన్నంపల్లిలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం చేయడం చాలా సంతోషంగా ఉంది అని, వెన్నంపల్లి గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ సంతోషంగా ఉంది అని, వెన్నంపల్లి గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఆరు గ్యారంటీలలో ఇప్పటి వరకు రెండు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమ పార్టీ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపగాని సారయ్యగౌడ్, గజేవేన సదయ్య, లంక సదయ్య, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక మండల అధ్యక్షుడు నూనెటి సంపత్‌యాదవ్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, ఎంపిటిసి, ఉపసర్పంచి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.








## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



జూలపల్లి,ప్రభాతవార్త : జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల ప్రజాపరిషత్ కార్యాలయం పైన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో వేణుగోపాలరావు జాతీయ జెండాను ఎగురవేశారు. తరువాత స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, వైస్ ఎంపీపీ మొగురం రమేష్, తహసీల్దార్ బషీరుద్దీన్, సర్పంచ్ దారబోయిన నర్సింగ్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఎండి లాల్ మొహమ్మద్, ఏపీవో సదానందం, ఉపసర్పంచ్ కొప్పుల మహేష్, ఎంపీటీసీ అమరగాని మమత ప్రదీప్‌కుమార్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

75వ గణతంత్ర వేడుకలు మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మూడు రంగుల జెండాలు ఎగురవేసి గౌరవ వందనం చేశారు. స్వీట్లును పంపిణీ చేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి జెండా ఆవిష్కరణ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వర్ణ విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో కవిత ముఖ్యఅతిథిగా ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావులు హాజరయ్యారు. విద్యుత్ కార్యాలయంలో ఏఈ సంపత్‌రెడ్డి, ఎలిగేడు గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచి బూర్ల సింధుజ, సుల్తాన్‌పూర్ సర్పంచి వెంకటేశ్వరరావు, ధూళికట్ట సర్పంచి కావేరి, ముప్పిరితోట సర్పంచి ఐలయ్యయాదవ్, లోకపేట సర్పంచి ప్రభావతి, లాలపల్లె సర్పంచి ఎల్లవ్వ, రాములపల్లి సర్పంచి సౌమ్య, ర్యాకేల్‌దేవ్‌పల్లి సర్పంచి విజయేందర్‌రెడ్డి, శివపల్లి సర్పంచి శ్వేత సంతోష్‌రావు జెండా ఆవిష్కరణ చేశారు. ధూళికట్ట సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు జెండా ఎగురవేశారు. పశువైద్యశాలలో డాక్టర్ ఝాన్సీ జాతీయ జెండాను ఎగురవేశారు. నారాయణపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచి మాడకొండల్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్లు వెంకటేశ్వరరావు, పల్లె హరీష్, వంగ అజయ్, ఎంపీవో అనిల్‌రెడ్డి, ఆర్ఐలు శైలజ, లత తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త : మండలంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రంగుల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్‌చారి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జాహెద్ పాషా, కార్యాలయంలో ఎంపీపీ నూనెటి సంపత్, పోలీసు స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాస్ సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తమ, ప్రభుత్వాసుత్రిలో డాక్టర్ శ్రీనివాస్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో నాగార్జున, ఐకెపి కార్యాలయంలో ఎపిఎం కనకయ్య, పశువైద్య కేంద్రంలో పశువైద్యులు సురేష్, కేడీసీసీ బ్యాంకు లో మేనేజర్ కరుణశ్రీ, వ్యవసాయ మార్కెట్‌లో ఆశాడపు రాజయ్య, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆడెపు శ్రీదేవిరాజు, ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు కుల సంఘాలు, ఆటో యూనియన్, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, యూనియన్ల ఆధ్వర్యంలో వాడవాడలా జెండాలను ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కామెడీ సంధ్య వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆయా పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా

### ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

భారత 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోరుట్లలో శుక్రవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎమె మ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, పోలీస్ స్టేషన్‌లో సిఐ, ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, కిరణ్‌కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజేశ్వర్, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ రాజేశ్వర్ రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కిషన్, ఎమ్మార్సీలో ఎంఈఓ గంగుల నరేశం, ఆర్టీసీ కార్యాలయంలో డిపో మేనేజర్ బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావులతో పాటూ ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. పద్మశాలీ సంఘం, చేనేత సహకారం సంఘం, గౌడ సంఘం, ట్రాక్టర్, వ్యాన్, ఆటో, మెకానిక్ అసోసియేషన్, ఎల్ఐసీ కార్యాలయం, లయన్స్‌క్లబ్, ఆనంద్‌నగర్ సంక్షేమ సంఘం, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం, హైదర్‌గూడ, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్, వృద్ధుల సంక్షేమ సంఘం, కాంగ్రెస్, బీజేపీ, ఏబీవీపీలతో పాటూ పలు యువజన సంఘాల నాయకులు కార్యాలయాల్లో ఈ కార్యక్రమాల్లో ఆయా కుల, యువజన సంఘాలు, అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : జాతీయ 75వ గణతం త్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంతో పాటూ మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో, తహశీల్దార్ కార్యాలయంలో, పోలీసుస్టేషన్‌లోలతో పాటూ పలు బీజేపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**మేడిపల్లిలో...**

మేడిపల్లి : జాతీయ 75వ గణతం త్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంతో పాటూ మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.








## ఒకే చోట మూడు జెండాలు ఆవిష్కరణ

**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఒక జెండా, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఒక జెండా, గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఒక జెండాను, మూడు కలిపి ఒకే చోట జెండాను ఎగురవేయడం చూపరులను ఆకట్టుకుంటుంది. ఈ కార్యక్రమంలో సొసైటి సింగిల్‌విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష, గ్రంథాలయ అధికారి మౌళి ఈ జెండాలను ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.



## కలెక్టర్చే ప్రశంసా పత్రం అందుకున్న తహసీల్దార్

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపుతున్న ఎలిగేడు తహసీల్దార్ స్వర్ణకు పెద్దపల్లిలో జరిగిన గణతంత్ర వేడుకలో జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశాంత పత్రం అందుకున్నారు. ప్రశంసా పత్రం అందుతున్న తహసీల్దార్‌కు మండల ప్రజా ప్రతినిధులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# వంజరు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**
వంజరి సంక్షేమం సంఘం కృష్ణానగర్, జగిత్యాల వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు పోతునుక మహేష్ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర వంజరిసంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్, అధ్యక్షులు పోతునుక మహేష్, లవంగ రాజేంధర్, బానుక బాస్కర్‌ల ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేయబడింది. విద్యార్థుల కోసం నోటు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వంజర సంఘం జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్, జగిత్యాల వంజరి సంక్షేమ సంఘం అధ్యక్షులు పోతునక మహేష్, సెక్రెటరీ లవంగ రాజేంధర్, కోశాధికారి బానుక భాస్కర్, ఉపాధ్యాక్షులు లవంగ శ్రీనివాస్, పంచాయతీ కమిటీ సభ్యులు ముల్లె లింబాద్రి, బోదుకని రాజన్న, లవంగ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు దాత్రిక శ్రీనివాస్, బానుక దశరథం, ముల్లె శేఖర్, ముల్లె మారుతి, , బోదుకని వేణు తుదిగని శంకర్ సాల్వేర్ నరేష్, తుదిగేని చక్రవర్తి, ముల్లె శ్రీధర్, లవంగ నాగరాజు, ఆముద రాజేంధర్, శ్రీను, కరిపె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బంజారా భాషలోకి భగవద్గీతను అనువాదం పట్ల హర్షం

### జియుయస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
బంజరా భాషలోకి భగవద్గీతను అనువాదం చేసిన కేతవత్ సోమ్లాల్‌కు పద్మశ్రీ అందుకోవడం పట్ల టిజియు యస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు హర్షం వ్యక్తం చేశారు. హైందవుల అత్యంత పవిత్ర గ్రంథం, భారతీయ సనాతన ధార్మిక గ్రంథమైనటువంటి భగవద్గీతను బంజరా భాషలోకి అనువదించినందుకు గాను భారత ప్రభుత్వం కేతవత్ సోమాల్ వారికి పద్మశ్రీని ప్రకటించడం పట్ల టిజియుయస్ తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్‌రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ నాయక్‌లు హర్షం వ్యక్తం చేశారు. భగవద్గీతలోని 701 శ్లోకాలను బంజారా భాషలో అనువదించి బంజారాలకు భగవద్గీతను అర్థం అయ్యేలా చేసిన బంజరా జాతిలోనే మొదటి వ్యక్తి అని కొనియాడారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డి

### రాజ్యాంగ నిజప్రతి ఆవిష్కరణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి మున్సిపాలిటీ 8వ వారన్డులో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కౌన్సెలర్ బొంకూరి భాగ్యలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కౌన్సెలర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిజప్రతిని చైర్ పర్సన్ మమతా రెడ్డి ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ బద్ధంగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో బొంకూరి సురేందర్ సన్నీ, వైస్ చైర్మన్ నాజ్మీన్ సుల్తానా, కౌన్సెలర్ దేవనంది రమాదేవి, సాబీర్ ఖాన్, జాహెద్ హుస్సేన్, ఫయాజ్, తూముల శ్రీనివాస్, గండు రంగన్న, దొడ్డె బాబు, బొంకూరి రాయమల్లు, గద్దల శ్రీనివాస్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వెల్గటూర్, ప్రభాతవార్త :**
వెల్గటూర్ మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం వాడ వాడలా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. మోడల్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహ్వానితులను బాగా ఆకర్షించాయి. రెవెన్యూ కార్యాలయంలో తాహశీల్దార్ శేఖర్, మండల పరిషత్‌లో ఎంపిడివో సంజీవరావు, ఎమ్మార్సిలో ఎంఈవో భూమయ్య, ఐకెపిలో చంద్రకళ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్వేత, పిఎసిఎస్‌లో గోలి రత్నాకర్, అంబేద్కర్ కూడలిలో రేగుంట నర్సయ్య, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాలను ప్రారంభించిన

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**బుగ్గారం, ప్రభాతవార్త :**
బుగ్గారం మండలంలోని మద్దునూర్, యశ్వంత్‌రావుపేట గ్రామాల నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాలను శుక్రవారం రోజున ధర్మపురి విప్‌ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నన్ను భాగస్వాములను చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధిపెంపు వంటి హామీలను అమలు చేయడం జరిగిందని, బుగ్గారం మండలానికి సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దునూర్ సర్పంచ్ తిరుపతి, యశ్వంత్‌రావుపేట సర్పంచ్ కోల రాజు, ఎంపిపి బాదినేని రాజమణి, జెడ్పిటిసి బాదినేని రాజేంధర్, వార్డు సభ్యులు అంజిత్, విజయ్, కాంగ్రెస్ మండల నాయకులు వేముల సుభాష్, నగునూరి నర్సాగౌడ్, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### – వేడుకల్లో జెండా ఆవిష్కరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో, పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయంలో, వ్యవసాయ మార్కెట్‌లో, పెద్దపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో, మసీదు చౌరస్తా, ఆటో అసోసియేషన్, లారీ అసోసియేషన్, చీకురాయి చౌరస్తా, రైల్వే హమాలీ సంఘం, శ్రీరామ్ నగర్, అయ్యప్ప దేవాలయం చౌరస్తా, పెద్దపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట వియ రమణా రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా సిపిఐ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జాతీయ జెండాను ఆవిష్కరించారు.



# జగిత్యాల వార్త

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జెడ్పి సిఈవో రఘువరణ్,జిల్లా పరిషత్ సభ్యులు,సిబ్బందితో కలిసి జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్. ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. జిల్లా ప్రజలకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులర్పించినట్లు పేర్కొన్నారు. స్వతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పురాంకితం కావాలని పిలిపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటు పాడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం,సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసిలు అశ్విని, రాజేంధర్‌రావు, జెడ్పి కో ఆప్షన్ సుబాన్, జెడ్పి సీఈవో రఘువరన్,పిఆర్ ఈఈ రెహ్మాన్, డిఈ మిలింద్, జిల్లా పరిషత్ సిబ్బంది,పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ధర్మపురి, ప్రభాతవార్త :**
ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయాల్లో తహశీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడివో కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడివో ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ జాతీయ జెండా ఎగరేశారు. స్థానిక సహకార సంఘ కార్యాలయంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండా ఎగరేశారు. అలాగే నంది కూడలి వద్ద కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీల కూడళ్ల వద్ద జెండాను ఎగరేశారు. స్థానిక ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించారు. పిల్లలచే వివిధ వేషాధారణలతో నాట్య ప్రదర్శన నిర్వహించగా స్థానికులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కోనరావుపేట,ప్రభాతవార్త:**
కోనరావుపేట మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై డి.అంజనేయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వేణుకుమార్, మండల వనరుల కేంద్రంలో ఎంఈవో రఘుపతి, సెస్ కార్యాలయంలో సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సాగర్, రైతు వేదికలో మండల వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మి, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ బండనర్సయ్యయాదవ్, కొలనూర్ సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషాలతో పాటు ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, కుల సంఘాల్లో అధ్యక్షులు, యూత్ సంఘాల్లో అధ్యక్షులు జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడంతో పాటు ఆయా గ్రామాల్లో యువకులకు ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. దీంతో గ్రామాలోన పండుగా వాతావరణం నెలకొంది.





# ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న తహశీల్ధార్, ఎస్ఐ, కానిస్టేబుల్



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో పెద్దపల్లి శాసనసభ నియోజకవర్గం గత ఎన్నికల్లో భాగంగా సమన్వయంతో అధికారులకు సూచనలు అందిస్తూ ఉత్తమ విశిష్ట ప్రతిభ సేవలు అందించినందుకు గాను ఓదెల మండల తహశీల్ధార్ బి. యాకన్నకు కలెక్టర్ మజమ్మిల్ ఖాన్ నుండి సేవా పత్రం అందుకున్నారు. అలాగే పోత్కపల్లి ఎస్ఐ ఎన్. శ్రీధర్ తో పాటు కానిస్టేబుల్ పి. శ్రీనివాస్ లకు కూడా వృత్తిలో అంకిత భావం, నైపుణ్యత తీరు కనబరిచినందుకు గాను ఉత్తమ సేవా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ మజమ్మిల్ ఖాన్, రామగుండం సిపి రేమ రాజేశ్వరి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా సేవా పురస్కారానికి ఎంపికైనా వారి రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పలువురు నాయకులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విధులలో ఉత్తమ సేవలందించినందుకు గాను మెట్‌పల్లి ఎస్సై చిరంజీవికి, మెట్‌పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టులో డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న మహేష్‌కు, మెట్‌పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ తిరుమల దేవికి, మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట్‌లో జూనియర్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న విష్ణుకు, మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో జూనియర్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న బట్టు శివకు, పుప్పాల రాములుకు జగిత్యాలలో నిర్వహించిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ యాస్మిన్ భాష, ఎస్పి సన్‌రపీత్ సింగ్‌లు శుక్రవారం ప్రశంసా పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాలను అందుకున్న పలువురు ఉద్యోగులకు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు.




# మెట్‌పల్లి వార్త

# ప్రశంసా పత్రం అందుకున్న జగన్

**కోనరావుపేట,ప్రభాతవార్త:**
కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జగన్ కలెక్టర్ అనురాగ్ జయంతి చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్‌శాఖలో ప్రజలకు మెరుగైనా సేవలందించిన వారికి కేటాయించే ప్రశంసా పత్రంను అందుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఈ ప్రశంసా పత్రంతో తన పై మరింతా బాధ్యత పెరిగిందన్నారు. ప్రజలు మరింతగా అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జగన్‌ను చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, ఎస్సై డి.అంజనేయులు అభినందించారు.

# సేవా పతకం అందుకున్న ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి



**కోనరావుపేట,ప్రభాతవార్త:**
పోలీస్‌శాఖలో విశిష్ట సేలందించిన ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డికి సేవా పతకం వరించింది. కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డికి 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకోని పోలీస్‌శాఖ సేవా పతకంకు ఎంపిక చేసింది. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో భాగంగా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సేవా పతకంను అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సేవా పతకంతో తనకు మరింతా బాధ్యత పెరిగిందనీ, ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింతా మెరుగైనా సేవలందిస్తానని అన్నారు. ఈ పతకం ఎంపికకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎంపిక పట్ల చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, ఎస్సై డి.అంజనేయులు అభినందించారు.

# శ్రీ మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న కొప్పుల, దాసరి

**ఓదెల, ప్రభాత వార్త:**
పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి వారిని శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డితో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఈవో బి. సదయ్య, ఆలయ చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్, డైరెక్టర్లు ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య బృందం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డిలను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారిఇరువురికి స్వామివారి ప్రతిమను బహుకరించి ప్రసాదాన్ని అందజేశారు. అదే విధంగా ఓదెల గ్రామంలోని ఎల్లమ్మ తల్లి, శివాలయం, రామాలయం లను సందర్శించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు కునారపు రేణుకాదేవి, మునేటి సంపత్ కుమార్, జడ్‌పిటిసి గంట రాములు యాదవ్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు, గ్రామశాఖ అద్యక్షులు పోలోజు రమేష్, ఆలయ కమిటి డైరెక్టర్లు డాక్టర్ సతీష్, ఆరెల్లి మొండయ్య, చింతం మొగిళి, కర్రె కుమారస్వామి, రైతు స్వర్ణలత జలపతి, లంబాడి తండా సర్పంచ్ గుగులోతు లక్ష్మి వస్త్రం నాయక్, ఉప సర్పంచ్ తీర్ధాల కుమార్, బోడకుంటి నరేష్, బుద్ధి కుమార్, మార్క రవి, మార్కా రమేష్, రాచర్ల కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రొఫెసర్ కోదండరామ్ కు ఎమ్మెల్సీ రావడం పట్ల సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**ఓదెల, ప్రభాత వార్త:**
ప్రొఫెసర్ కోదండరామ్ కు ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీ పదవి రావడం పట్ల మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గోశిక రాజేశం సిఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ..... తెలంగాణ ఉద్యమంలో పొఫెసర్ కోదండరాం కీలకపాత్ర పోషించారని, ఆయనకు ఈ పదవి ఇచ్చినందుకు సిఎంకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల మాధవ రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ జెండా అవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామిలును అమలు చేయడం దిశగా పని చేయడం జరుగుతుందని అన్నారు. ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10లక్షల సహాయం పెంపు చేయడం జరిగిందని అన్నారు.ప్రజాపాలన కార్యాక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని,ప్రజలందరికి అరు గ్యారంటిలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మ్యాన ప్రసాద్, శివ ప్రసాద్, గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, కాముని వనిత, స్వరుప, సామల పావని, చందన,చేరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





రాజన్న సిరిసిల్ల వార్త

## ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ప్రెస్‌క్లబ్ సభ్యులు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు ప్రణయ్, ప్రధాన కార్యదర్శి శ్యాం, గౌరవ సలహాదారులు పిల్లి శ్రీనివాస్, సామల గట్టు, వెంగల శ్రీనివాస్, క్లబ్ సభ్యులటు మోర శ్రీకాంత్, అనిల్ రావ్, బాలు, రెడ్డి శేఖర్, మధు, దినేష్, సాగర్, శ్రీనాథ్ రావు, సంతోష్, పరుశ రాములు, ప్రశాంత్‌తోపాటు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా క్రికెట్ టోర్నమెంట్



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

జనవరి 26 జెండా పండుగను పురస్కరించుకొని తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన మొదటి విజేత బల్లె మోహన్ టీంకు 7వేల రూపాయల ట్రోఫీ, రన్నర్ అప్‌గా నిలిచిన జట్టు మల్యాల బాబు టీంకు 3వేల రూపాయల ట్రోఫీని బండి దేవేందర్ యాదవ్ అందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు అందరూ కలిసి టోర్నమెంట్‌కు సహకరించిన వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి లక్ష్మి, వైస్ ఎంపిపి జగంటి అంజయ్య, నీరటి బాబు, ఉప సర్పంచ్ రవి, బల్లెపు దేవయ్య, బల్లెపు ఐలయ్య, చెదల దేవయ్య, బొజ్జ రాజు, కతేర్ శంకర్, కంకణాల దేవరాజు, చెదల లక్ష్మణ్, కాసారం శ్రీనివాస్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బిరుదును పరామర్శించిన ఆర్టీసీ ఎం.డి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

పెద్దపల్లి మాజీ శాసన సభ్యులు బిరుదు రాజమల్లు అనారోగ్యంతో ఇటీవల హైదరాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ శుక్రవారం మెడికవర్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. బిరుదు రాజమల్లు ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో మాట్లాడి తెలుసుకున్నారు.



## విజేత జట్టుకు నగదు బహుమతి, ట్రోఫీ ప్రదానం



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు 5వేల రూపాయల నగదు బహుమతులను, టోఫీని ప్రదానం చేశారు. ముస్తాబాద్‌మండలం తుర్కపల్లి గ్రామంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కాశోల్ల పద్మ దుర్గాప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం క్రికెట్ పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి, అంబేద్కర్ సంఘం నాయకులు బాలయ్య, నర్సయ్య, పాఠశాల ఉపాధ్యాయురాలు, యూత్ సభ్యులు,పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

మండలంలో 75వ గణతంత్ర దినత్సోవాన్ని పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక మున్సిపల్ కోర్టులో న్యాయమూర్తురాలు ప్రియాంక, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శశికళ, పోలీస్ స్టేషన్‌లో సిఐ జగదీష్, మున్సిపల్ కార్యాలయం ముందు కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, సింగల్ విండో కార్యాలయంలో సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సెక్రటరీ, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలు సూపరింటెండెంట్ రమాదేవి, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేసి, గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు. పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల హైస్కూల్‌కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వివిధ వేషాధారణలతో ర్యాలీని నిర్వహించి, నృత్యాలు చేశారు. విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

## పిఎసిఎస్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం ప్రాథమికక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కెడిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్, సహకార సంఘం చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోసంఘం వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణా రెడ్డి, ఎంపిపి జక్కుల ముత్తయ్య, సహకార సంఘం పాలక వర్గ సభ్యులు గుజ్జ గోపాల్ రావు, అల్గం నిర్మల పాపయ్య, గిరి వీరేందర్, అల్లాడి యాదగిరి రావు, ఏలువాక కొమురయ్య, కొంకటి మల్లయ్య, మాజీ డైరెక్టర్లు జంగ మోహన్ రెడ్డి, మెంగాని తిరుపతి, సిఈవో దాసరి ప్రసాద్ తదితరులున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రుద్రంగి ప్రభాతవార్త :**

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంగం స్వరూపరాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాంతో కలిసి ఎంపీడీవో శంకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజాప్రతినిధులకు, విద్యార్థులకు నాయకులకు సిబ్బందిలకు స్వీట్లు పంపిణీ చేశారు. సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తర్రె ప్రభలతతో కలిసి కార్యదర్శి, మండల నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గ్రామ నాయకులకు, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలికి ఉత్తమ అవార్డు



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామ అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు మంజూల జిల్లా కలెక్టర్ అనురాగ్‌జయంతి చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం రోజున శుక్రవారం ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య లక్ష్మి సేవలు, ఇతర కార్యక్రమాలను ముందుకు తీసుకుపోగా ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు. ఉత్తమ అవార్డు పొందిన మంజూలను సిడిపిఓ ఎల్లయ్య, సూపర్ వైజర్ శంకరమ్మ, మండల ఉపాధ్యాయులు అభినందించారు.

## శాలివాహన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్ మండల కేంద్రంలో శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా గ్రామ సంఘం కమిటీ, యువజన సంఘం అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.















# మువ్వన్నెల రెపరెపలు





## చెక్కు చెదరని రాజ్యాంగం భారత్ సొంతం

- పద్మ అవార్డు గ్రహీతలకు అభినందనలు
- తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రపంచంలోని ఎన్నో దేశాలు రాజ్యాంగాన్ని అనేక సార్లు మార్చుకున్నాయని, చెక్కు చెదరని భారత రాజ్యాంగాన్ని అందించిన ఘనత బాబా సాహెబ్ అంబేద్కర్ దేనని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బండి సంజయ్ శుక్రవారం ఉదయం ఎంపీ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజలకు గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కరీంనగర్‌లోని పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు హాజరైన బండి సంజయ్‌కు అధికారులు స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించడంతో పాటు పలువురిని సత్కరించారు. అనంతరం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు మన పూర్వీకులు ఎన్నో ఉద్యమాలు చేశారని, ఎంతోమంది అమరుల త్యాగాలతో, పోరాటాలతో సాధించుకున్న భారతదేశానికి సొంత రాజ్యాంగం ఉండాలని అందరూ భావిస్తే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అద్భుతమైన రాజ్యాంగాన్ని మనకు అందించి, ప్రపంచంలోనే ప్రజాస్వామ్యానికి తల్లిగా తీర్చిదిద్దారని అన్నారు. అలాగే కేంద్రం పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపికైన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు, సినీ నటుడు చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ నుండి పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన కూరెళ్ల విఠలాచార్య, గడ్డం సమ్మయ్య, కేతావత్ సోమ్‌లాల్, వేలు ఆనంద చారి, దాసరి కొండప్పలకు తెలంగాణ ప్రజల పక్షాన శుభాభినందనలు చెప్పారు.

### కరీంనగర్‌లో...

**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాను 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన మీ అందరికీ మరియు జిల్లాలోని ప్రజలందరికీ నా హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ఎందరో త్యాగాధనులు పోరాటాల ఫలితంగా 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం లభించింది. స్వాతంత్ర్య సాధనకు పోరాడిన త్యాగధనులందరిని ఈ సందర్భంగా స మ్మరించుకుంటూ జోహార్లను అర్పిస్తున్నాము. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పతాకావిష్కరణ చేస్తున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ జడ్పీ చైర్మెన్ కనుమల్ల విజయ అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ డీసీసీ రాజు నగర మేయర్ వై సునీల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

































వార్త










# మువ్వన్నెల రెపరెపలు




## చెక్కు చెదరని రాజ్యాంగం భారత్ సొంతం

- పద్మ అవార్డు గ్రహీతలకు అభినందనలు
- తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రపంచంలోని ఎన్నో దేశాలు రాజ్యాంగాన్ని అనేక సార్లు మార్చుకున్నాయని, చెక్కు చెదరని భారత రాజ్యాంగాన్ని అందించిన ఘనత బాబా సాహెబ్ అంబేద్కర్ దేనని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బండి సంజయ్ శుక్రవారం ఉదయం ఎంపీ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజలకు గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కరీంనగర్‌లోని పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు హాజరైన బండి సంజయ్‌కు అధికారులు స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించడంతో పాటు పలువురిని సత్కరించారు. అనంతరం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు మన పూర్వీకులు ఎన్నో ఉద్యమాలు చేశారని, ఎంతోమంది అమరుల త్యాగాలతో, పోరాటాలతో సాధించుకున్న భారతదేశానికి సొంత రాజ్యాంగం ఉండాలని అందరూ భావిస్తే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అద్భుతమైన రాజ్యాంగాన్ని మనకు అందించి, ప్రపంచంలోనే ప్రజాస్వామ్యానికి తల్లిగా తీర్చిదిద్దారని అన్నారు. అలాగే కేంద్రం పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపికైన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, సినీ నటుడు చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ నుండి పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన కూరెళ్ల విఠలాచార్య, గడ్డం సమ్మయ్య, కేతావత్ సోమ్‌లాల్, వేలు ఆనంద చారి, దాసరి కొండప్పలకు తెలంగాణ ప్రజల పక్షాన శుభాభినందనలు చెప్పారు.

### కరీంనగర్‌లో...

**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాను 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన మీ అందరికీ మరియు జిల్లాలోని ప్రజలందరికీ నా హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ఎందరో త్యాగాధనులు పోరాటాల ఫలితంగా 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం లభించింది. స్వాతంత్ర్య సాధనకు పోరాడిన త్యాగధనులందరిని ఈ సందర్భంగా స్మరించుకుంటూ జోహార్లను అర్పిస్తున్నాము. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పతాకావిష్కరణ చేస్తున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ జడ్పి చైర్మెన్ కనుమల్ల విజయ అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ డీసీసీ రాజు నగర మేయర్ వై సునీల్‌రావు తదితరులు పాల్గొన్నారు.





















# హుజూరాబాద్ డివిజన్‌లో ఘనంగా 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

## వాడవాడల ఎగిరిన మువ్వన్నెల జెండా రెపరెపలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్ మండలాల పరిధిలో శు క్రవారం 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు వాడవాడల మువ్వన్నెల జెండా ముచ్చటగా రెపరెపలాడింది. ఈ గణతంత్ర్య వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థినీ, విధ్యార్థులు దేశబక్తితో ఉత్సాహంగా జరుపుకున్నారు. హుజురాబాద్ కోరు ట సముదాయంలో న్యాయమూర్తులు అలేఖ్య, స్వాతి జెండా ఎగురవేసారు. హుజురాబాద్ ఆర్డివో కార్యాలయంలో ఆర్డివో రాజు, జమ్మికుంట గాంధీచౌక్‌లో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, ఎసిపి కార్యాలయంలో ఎసిపి జీవన్‌రెడ్డి, తహసిల్దార్ల కార్యాలయంలో విజయ్‌కుమార్, రజిని, మాదవి, నిజామోద్దిన్, ఎడిఎ కార్యాలయంలో సునీత, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సమ్మయ్యలు జెండాలు ఎగురవేయగా, హుజురాబాద్ ఠానాలో బొల్లం రమేష్, రూరల్ ఠానాలో సంతోష్‌కుమార్, జమ్మికుంట ఠానాలో బార్పాటి రమేష్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఠాకూర్ ఈశ్వర్‌సింగ్, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ దుర్గాభవని, అక్బర్ హుస్సేన్‌లు, సింగిల్‌విండో కార్యాలయంలో పొనగంటి సంపత్, ఎంపిడివో కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఘనంగా గణతం త్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. నియోజకవర్గంలోని 108 గ్రామపంచాయితీలలో వారి పదవి కాలం ముగుస్తుండడంతో సర్పంచులు, కార్యదర్శులు ఆనందోత్సాహాల మధ్య జెండా పండుగ నిర్వహించారు.

**హుజురాబాద్ డివిజన్‌లో ఉత్తమ ఉద్యోగులు వీరే..**

జమ్మికుంట మున్సిపాలిటీ కమీషనర్ బ్రిరు శ్రీనివాస్‌కు ఉత్తమ ఉద్యోగిగా కరీంనగర్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. హుజురాబాద్ డివిజన్‌లో 108, 102 వాహనాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలందించిన ఉద్యోగులకు ఆరుగురికి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. జమ్మికుంట కమీషనర్ శ్రీనివాస్‌కు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు రావడం పట్ల జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, కౌన్సిలర్లు, తోటి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.





# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

జమ్మికుంట, ప్రభాత వార్త: 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గూడెపు సారంగపాణి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్మికుంట పట్టణ, మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. సలీం, యగ్గని శ్రీనివాస్, చిన్నింటి నాగేంద్ర, ఇమ్రాన్, ఎర్రం సతీష్ రెడ్డి, ఎండి. సలీం, పోతిరెడ్డి మల్లయ్య, గుర్రపు ప్రవీణ్, చంచల శ్రీనివాస్, పోతుల విజయ్, రోమాల రాజ్, యాట్ల అశోక్, కురిమిళ్ళ శ్రీనివాస్, మడిపల్లి అశోక్, పెద్ద ఎత్తున విద్యార్థినులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. మండల వ్యాప్తంగా మువ్వెన్నల జజెండా రెపరెపలాడింది. కమలాపూర్ మండలంలోని తహశీల్ధార్ కార్యాలయం నందు తహశీల్ధార్ మాధవి, మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో బాబు, పోలీస్ స్టేషన్ నందు సిఐ సంజీవ్, మండల వనరుల కేంద్రం నందు ఎంఈవో రామ్ కిషన్ రాజు, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని అలపించారు. కమలాపూర్ గ్రామపంచాయతీ నందు సర్పంచ్ విజయ తిరుపతి, గూడూరు గ్రామంలో సర్పంచ్ అంకతి సాంబయ్య, ఉప్పల్ లో గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ రావు, శంభునిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పెండ్యాల రవీందర్ రెడ్డి, మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామ సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయంల నందు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా సంస్థల ప్రధానోపాధ్యాయులు, మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ చేశారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఉప్పల్ గ్రామంలో గర్ల్స్ హైస్కూల్ నందు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీలకు ఉప్పల్ గ్రామానికి చెందిన నాయినేని తిరుపతి రావు బహుమతులు ప్రధానం చేశారు. కానిపర్తి గ్రామంలోని పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు స్నేహం ఫౌండేషన్ వారు బహుమతులను అందజేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆర్ఐలు, పోలీస్ సిబ్బంది ఆయా కార్యాలయాల సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్ఎంకు ప్రశంసా పత్రం ప్రధానం

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సెకండ్ ఇయర్ విధులు నిర్వహిస్తున్న పుల్ల జమునకు అత్యుత్తమ ప్రశంస పత్రం లభించింది. జనవరి 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పుల్ల జమున సెకండ్ ఏఎన్ఎం గా కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధి నిర్వహణలో అత్యుత్తమ విధులు నిర్వహించినందుకు గాను హన్మకొండ జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డిఎం హెచ్ఓ డాక్టర్ మదన్‌మోహన్ రావు, కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు, పిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ నరేష్, జమునను అభినందించారు. వీరితో పాటు సహ ఉద్యోగులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు కూడా అభినందించారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలో 26 గ్రామాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల తహశీల్ధార్ కార్యాలయంలో తహశీల్ధార్ తిరుమల రావు, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో కె. శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బి. వంశీకృష్ణ, విండో కార్యాలయంలో చైర్మన్ భాస్కర్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి, కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కరస్పాండెంట్ మనోజ్, హామాలీ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు నీల మొండయ్య, మాల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు వొరెం రవీందర్, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రెడ్డి రాజుల రవి, గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతం పాడిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంపిడివో కార్యాలయం, తహశీల్ధార్ కార్యాలయంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్ లతో పాటు అధికారులు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ నిజాముద్దీన్, వ్యవసాయ అధికారి గణేష్, కో ఆప్షన్ మెంబర్ హమీద్, ఎంపిటిసిలు కాసం వీరారెడ్డి, రాధరపు రామ్ చందర్, నల్ల మమత తిరుపతి రెడ్డి, మూల రజిత పుల్లారెడ్డి, స్వరూప నర్సింహా రెడ్డి, సమత మల్లయ్య, రెవెన్యూ పరిశీలకులు నాగరాజు, ప్రత్యూష, ఆయా గ్రామాల సర్పంచ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర్య దినోత్సవం సందర్బంగా ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు

## 40వేల రూపాయల విలువగల బహుమతులను బహుకరించిన సర్పంచ్ శారద

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో ఉత్తమ ప్రభుత్వ సెకండరీ పాఠశాలగా గత 15సంవత్సరాలుగా జిల్లా అధికారుల మన్నలను పొందుతున్న హుజురాబాద్ మండలం చెల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 75వ గణత ంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సమీప గ్రామపంచాయితీ శాలపలి-ఇందిరానగర్ సర్పంచ్ అయిన కొడుగూటి శారదప్రవీణ్ ముఖ్య అతిథిగా హజరైనారు. చెల్పూర్ గ్రామ సర్పంచ్ నేరేళ్ల మహేందర్‌గౌడ్ విజ్ఞప్తి మేరకు గణతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్బంగా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థి, విద్యార్థులకు సర్పంచ్ కొడిగూటి శారద 40వేల విలువ గల బహుమతులను అందజేసారు. 2023-24 ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో జిపిఎ 10/10 మార్కులు సాధించే ప్రతి విద్యార్థికి శాలపల్లి-ఇందిరానగర్ గ్రామపంచాయితీ తరుపున 5116/- అందిస్తామని వారు సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విధ్యార్థులు, వార్డు సభ్యులు, గ్రామ పురప్రముఖులు పంజాల వెంకటయ్య, కాల్వ పాపిరెడ్డి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి... సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి దిశగా పయనిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శుక్రవారం పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తుందని అన్నారు. తెలంగాణలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అన్నారు. ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, నాయకులు పులి సత్యం, ప్రభాకర్, పొద్దుపొడుపు లింగారెడ్డి, దూది శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతాం

మహనీయుల త్యాగాలు మరువలేనివి

జాతీయ జెండాను ఎగురవేసిన రామగుండం ఎమ్మెల్యే

నియోజక వర్గ ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు 75వ

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతోపాటు గోదావరిఖని ప్రధాన చౌరస్తా, లక్ష్మీనగర్‌లో జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం నియోజక వర్గ ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు రామగుండం ఎమ్మెల్యే గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రభుత్వాన్ని ఇపుడిప్పుడే పునర్నిర్మించు కుంటున్నామని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా చేరే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. రానున్నరోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రామగుండం నియోజక వర్గ సమస్యలను తీసుకెళ్లి నియోజక వర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజావాణి పేరుతో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నేరుగా ప్రజల నుంచే దరఖాస్తులను స్వీకరించి, ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, పది లక్షల ఆరోగ్య బీమా సౌకర్యంతోపాటు ఇతర పథకాలను ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాలను అమలు చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే

– రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆలోచన విధానాలను అమలు చేసిన ఘనత తెలంగాణ తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోరుకంటి చందర్ తిలక్ నగర్ డౌన్ ఆటో యూనియన్, తిలక్ నగర్ సీనియర్ సిటిజన్ కార్యాలయం, ఎల్‌బినగర్, 25వ డివిజన్ కెసిఆర్ కాలనీ, బస్టాండ్ కాలనీ, గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో పేద ప్రజల బతుకులు మారలేదని అన్నారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన తరహాలో నూతన ప్రభుత్వం పాలన అందించాలని ఆకాంక్షించారు. రామగుండం నియోజక వర్గంలో పరిశ్రమలు నెలకొల్పిన యువతకు ఉపాధి



ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, కార్పొరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, కొమ్ము వేణుగోపాల్, అయిత శివకుమార్, బిఆర్ఎస్ నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, గోపు అయిలయ్య యాదవ్, తోడేటి శంకర్ గౌడ్, నారాయణదాసు మారుతి, జాహిద్ పాషా, నూతి తిరుపతి, అచ్చ వేణు, పిల్లి రమేష్, మెతుకు దేవరాజ్, చెలకలపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 2లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా మొదట జిఎం ఆఫీస్‌లో జిఎం ఎల్.వి.సూర్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. అలాగే సేవా భవన్‌లో ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. అలాగే అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ సిబ్బంది, స్కూల్ పిల్లలచే గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం స్కూల్ పిల్లలచే సాంస్కృతి కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఉద్యోగులు, వారి కుటుంబాలు, ప్రజలకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనుభావుల కృషి ఫలితంగా స్వతంత్ర ఫలాలను మనం అనుభవిస్తున్నామని అన్నారు. దేశ, రాష్ట్ర పురోభివృద్ధిలో సింగరేణి తనదైన పాత్రను పోషిస్తుందని అన్నారు. సింగరేణి పురోభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరి జిగురు రవీందర్, అధికారులు మధుసూదన్, శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ సలీం, నరసింహ రావు, బి.రవీందర్, ఎర్రన్న, ధనుంజయ, డి.రాజేంద్ర ప్రసాద్, మురళీకృష్ణ, మాధవ రావు, బూక్య దేశాయి, షరీఫ్ మహ్మద్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

– మండల పరిషత్‌లో మొరాయింపు



చందుర్తి, ప్రభాతవార్త.

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చందుర్తి మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. చందుర్తి బస్టాండ్‌లో రాజీవ్ విగ్రహం వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎంఆర్ఓ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రవీందర్, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి సంపత్, సంక్షేమ వసతి గృహంలో వార్డెన్ రవీంద్ర స్వామి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కళాశాలలో ప్రిన్సిపాల్ మల్లేశం, బిఆర్ఎస్ జెండా వద్ద పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, బిజెపి జెండా వద్ద మండల అధ్యక్షులు రాకేష్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, గ్రంథాలయంలో శ్రీనివాస్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా చిన్నారుల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బిఆర్ఎస్, మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాలు మొరాయించాయి. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో 9.30గంటల తరువాత ఆలస్యంగా జాతీయ జెండాను ఎగురవేశారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి రాణించాలి



చందుర్తి, ప్రభాతవార్త.

విద్యార్థులు కష్టపడి పట్టుదలతో చదివి రాణించాలని చందుర్తి మండలం మర్రిగడ్డ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దూది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మర్రిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు తన సొంత డబ్బులతో బహుమతులను ప్రదానం చేశారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాలకు ఫర్నిచర్ కూడా అందజేశారు. గ్రామంలో యువతకు క్రీడా దుస్తులు, క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన శ్రీనివాస్ రెడ్డిని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, గౌడ యువసేన మండల అధ్యక్షుడు మల్యాల రాజశేకర్ గౌడ్, నాయకులు ఇందూరి మధు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహార ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని ఆవునూర్ జడ్పిహెచ్ఎస్ 2007-2008 విద్యా సంవత్సరం ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థులు నవదుర్గ యంగ్ స్టర్ యూత్ అసోసియేషన్ తరుపున పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ అల్పాహారం ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయలను శుక్రవారం అందజేశారు. అదేవిధంగా 2006-2007 ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థులు దుర్గా మాత యూత్ అసోసియేషన్ తరుపున 2వేల రూపాయలను పాఠశాలకు అందించారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్‌కు ఈ సహాయాన్ని అందించారు. సహాయం అందించిన పూర్వ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లిదండ్రుల కలలను పిల్లలు నెరవేర్చాలి

### –సర్పంచ్ దేవా సతీష్‌రెడ్డి

**మానకొండూర్, ప్రభాతవార్త :**

తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి మంచి ప్రయోజకుడు కావాలనే తల్లిదండ్రుల కలలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలదేనని గట్టుదుద్దనపల్లి సర్పంచ్ దేవా సతీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గట్టుదుద్దనపల్లి గ్రామ ప్రభుత్వ హైస్కూల్‌లో నూతనంగా కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ మంజూరు కాగా, ప్రభుత్వ హైస్కూల్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దేవా సతీష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు ప్రాఖ్యతలు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం కోసం తనవంతు కృషిచేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. మండలంలోని 27గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో ఎక్కలేనటువంటి కంప్యూటర్ ల్యాబ్‌ను గ్రామ పాఠశాల విద్యార్థుల కోసం తీసుకురావడం జరిగిందన్నారు. గట్టుదుద్దెనపల్లి గ్రామ ప్రభుత్వ హైస్కూల్‌కు కంప్యూటర్ ల్యాబ్ మంజూరుకు కృషిచేసిన డీఈవో జనార్ధన్‌రావు, ఎంఈఓ మధుసూదనాచారిక ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సర్పంచ్ దేవా సతీష్‌రెడ్డి జెండా ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలి



### సీఐటీ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త : రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీ జిల్ల అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సదాశిపల్లి చౌరస్తాలో సీపీఎం పార్టీ కార్యదర్శి సుంకరి సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సీఐటీ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కులమత ప్రాంతాలు, పేద, ధనిక అనే తేడా పక్షపాతం లేకుండా దేశంలో రాజ్యాగం వ్యవస్థ అందరికీ అందుబాటులో ఉండాలని భారత రాజ్యాంగాన్ని రూపొందించుకొని దానిని అమలుపరిచిన రోజు దానికి చిహ్నంగా గణతంత్ర దినోత్సవాన్ని ప్రజలు జరుకోవడం జరుగుతుందన్నారు. మన రాజ్యాంగం లౌకికత్వాన్ని పెంపొందించాలని రాజ్యాంగ పీఠికలో పేర్కొనడ జరిగింది కానీ నేటి పాలకులు రాజ్యాంగంలో ఉన్నటువంటి ప్రజల యొక్క ప్రాథమిక హక్కులను హరిస్తూ రాజ్యాంగ వ్యవస్థను పెట్టుబడి దారులకు భూస్వాములకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. లౌకిక తత్వానికి భిన్నంగా స్వార్ధ ప్రయోజనాలకు అనుకూలంగా రాజ్యాంగ హక్కులను హరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హామాలీ సంఘం అధ్యక్షుడు చౌదరి సంపత్, ఉపాధ్యక్షుడు పోచయ్య, సహాయ కార్యదర్శి పాలవేని శ్రీనివాస్, రైస్‌మిల్ ఆపరేటర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శాతరాజు భద్రయ్య, సీఐటీయు మండల కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, హామాలీ సంఘం నాయకుడు గంగారం, మండల నాయకులు మల్లారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు అంతర్ జిల్లా దొంగల అరెస్టు

### రూ.40వేల నగదు, రెండు సెల్‌ఫోన్‌ల స్వాధీనం

### ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ఐడియా, బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్స్‌లోని బ్యాటరీలు దొంగిలించిన ఐదుగురు అంతర్ జిల్లా దొంగలను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి అరెస్టు వివరాలను వెల్లడించారు. గత నెల 16న మండల పరిధిలోని ముస్తాఫనగర్, దమ్మన్నపేట గ్రామాలలోని ఐడియా, బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్స్‌లోని బ్యాటరీలు దొంగలించినట్లు ఐడియా, బిఎస్ఎన్ఎల్‌లలో పనిచేసే కిరణ్, ముత్తయ్యలు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా పెద్దమ్మ స్టేజీ ప్రాంతంలో వుడెం అరుణ్ కుమార్, బోడమీది రవి, గాయిని మైసయ్య, గొలుసు లింగంలను అరెస్టు చేసి విచారించగా, నారాయణపూర్ గ్రామానికి చెందిన అరుణ్‌కుమార్ గతంలో బిఎస్ఎన్ఎల్ కంపెనీలో సూపర్‌వైజర్‌గా పనిచేశాడని, అతను మిగతా నిందితులను కలుపుకొని ఒక ముఠాగా ఏర్పడి దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడించారు. వారు దొంగిలించిన సొమ్మును కామారెడ్డి పట్టణానికి చెందిన కలీం అహ్మద్‌కు అమ్మినట్లు తెలుపగా, కలీం అహ్మద్‌ను అరెస్టు చేసి వారి దగ్గరనుండి రూ. 40వేల నగదు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనపర్చుకుని డిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పట్టుబడ్డ నిందితులు గతంలో బాన్సువాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడగా అట్టి దొంగతనానికి సంబంధించి రూ.1.50 వేల నగదు, 72 బ్యాటరీలు దొంగతనానికి ఉపయోగించిన కారు, టాటా ఎస్ అటోని పోలీసులు స్వాధీనం చేసుకున్నారన్నారు. వీరు కామారెడ్డి జిల్లాలో దాదాపు పది కేసులలో నిందితులుగా అరెస్టు చేయబడి దొంగతనాలను ఒప్పుకున్నారని, గాంధారి గ్రామానికి చెందిన మరోక నేరస్థుడు మ్యాతరి సాయిలు పరారీలో ఉన్నట్లు త్వరలోనే పట్టుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్సై రాంమోహన్‌లతో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గణతంత్ర వేడుకలలో అంబేద్కర్‌ను విస్మరించిన పాలకవర్గం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గణతంత్ర దినోత్సవ వేడుకలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పంచాయతీ పాలకవర్గం విస్మరించింది. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాన్ని విస్మరించారు. అంబేద్కర్ విగ్రహానికి కనీసం పూలమాల వేసి జెండాను ఎగురవేయలేదు. భారత రాజ్యాంగ నిర్మాత పట్ల పంచాయతీ పాలకవర్గం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.



# చొప్పదండి వార్త

## మానకొండూర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని వివిధ గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముద్దసాని సులోచన, తహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ రాజు, పోలీస్ స్టేషన్‌లో సీఐ మాదాసు రాజ్‌కుమార్ జెండాను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు జెండా ఆవిష్కరించారు. మానకొండూర్, గట్టుదుద్దనపల్లి, దేవంపల్లి, ఊటూరు గ్రామాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాల్లో అధ్యక్షుడు జెండా ఆవిష్కరించారు. కరీంనగర్ డెయిరీ లక్ష్మీపూర్(వెల్ది)బిఎంసియులో ఇంచార్జ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలను నిర్వహించారు. అలాగే మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముందుగా ఆయాగ్రామాలలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట పట్టణంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రజని రెడ్డి, జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణ సిఐ బర్పాటి రమేష్, రూరల్ పోలీస్ స్టేషన్ లో రూరల్ సిఐ కిషోర్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో కల్పన, జమ్మికుంట పిఎసిఎస్‌లో పిఎసిఎస్‌లో చైర్మన్ పొనగంటి సంపత్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి రెడ్డి నాయక్, అబ్కారి పోలీస్ స్టేషన్ లో సిఐ అక్బర్ హుస్సేన్, పలు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితంగా 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం లభించిందని, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకికవాదం పునాదిగా మన భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమల్లోకి రావడంతో భారతదేశంలో సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర, రాజ్యాంగం అవతరిచిందని అప్పటినుండి జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని గొప్ప జాతీయ పండుగగా మనం జరుపుకుంటున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, డిప్యూటి తహశీల్ధార్ నీలం శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తిరుపతి సంతోష్, ఏఎస్ఓ హైమావతి, ఎస్ఐ రాజేష్, ఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డులు అనంతరం కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. మున్సిపల్ బి. కమీషనర్, మేనేజర్ భూపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, ఎంపివో సతీష్ కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వాడవాడల ఎగిరిన మువ్వన్నెల జెండా..ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గంగాధర,ప్రభాతవార్త.

గంగాధర మండలంలో వాడవాడల గణతంత్ర దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలోని మండల పరిషత్ ,మండల తహసీల్దార్,పోలీస్‌స్టేషన్,మహిళాస్వశక్తి భవనం,మండల మానవ వనరుల కేంద్రంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలలో మువ్వనెనల జెండాను ఆయా కార్యాలయాల ప్రతినిధులు జాండావిస్కరణ చేశారు .గ్రామాలలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామపంచాయితీలలో జండా వందనం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో మండల తహసీల్దార్ రమేష్, ఎస్సై అభిలాష్ మండల అభివృద్ధి అధికారి మల్హోత్ర, ఆయాశాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రవేటు పాఠశాలలో:** గంగాధర మండల కేంద్రంలోని వివేకానందా, మధురానగర్‌లోని సురభి కాన్వేంటు, విన్నర్‌ఎడ్జ్ హైస్కూల్, లక్ష్మిదేవిపల్లిలోని నరేంద్ర విద్యాలయం,గర్శకుర్తిలోని సరస్వతీ విద్యాలయం, గట్టుభూత్కూర్‌లోని శ్రీసాయి విద్యానికేతన్,జండావందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులచే ప్రభాతభేరి నిర్వహించారు.వివిద



వేశధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యాలు పి.లక్ష్మారెడ్డి, జి.అనంతరెడ్డి, సిహెచ్.వీరేశం, సిహెచ్.నర్సయ్య, గంగాధర రాజేశం,గుజ్జుల గోపాల్‌రెడ్డి ,టి.మల్లయ్య, మిట్టపెల్లి రాజశేఖర్,జి.నర్సయ్య,విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలో శుక్రవారం ఘనతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు వీధుల గుండా దేశ భక్తి గీతాలు పాడుతూ ర్యాలీ తీసారు. ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలలో జాతీయా జెండా ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.ఏ పారూఖ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో పుల్లయ్య, మార్కెట్ కార్యాయంలో చైర్మన్ లోక నిర్మల మల్లారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సతీష్, ఆయా గ్రామ పంచాయాతీలలో సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, బిజెపి కార్యాలయంలో అధ్యక్షులు గంగుల కొమురెల్లి జాతీయా జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, కో అప్షన్ సభ్యులు రహీం, ఎంపివో మహేందర్, డిటి విష్ణువర్ధన్, సూపర్‌డెంట్ చక్రధర్, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### -వార్త యూనిట్ ఆఫీస్‌లో జెండా ఆవిష్కరణ

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కరీంనగర్ వార్త దినపత్రిక యూనిట్ కార్యాలయం అల్గునూర్‌లో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ప్రతినిధి కురుకుంట్ల అజయ్ కుమార్ వార్త యూనిట్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితంగా 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకికవాదం పునాదిగా మన భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమల్లోకి రావడం జరిగిందన్నారు. భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించడంతో గణతంత్ర దినోత్సవాన్ని గొప్ప జాతీయ పండుగగా జరుపుకుంటున్నామని తెలిపారు. స్వాతంత్ర్య సాధనకు



పోరాడిన త్యాగధనులందరిని ఈ సందర్భంగా స్మరించుకుంటూ జోహార్లను అర్పిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో యూనిట్ ఆఫీస్ సిబ్బంది వెంకటేశ్, శేఖర్, రవీందర్, రమేశ్, వేణు, అంజన్ కుమార్, భాను, సరోజనలు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో రెపరెపలాడిన జాతీయ పతాకం

### -మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:




కరీంనగర్ వావిలాలపల్లి, భగత్‌నగర్, మంకమ్మతోట, రేకుర్తి, కొత్తపల్లిల ోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్, వివిధ శాఖల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో శుక్రవారం దేశ ఔన్నత్యాన్ని భారతరాజ్యంగ మార్గదర్శకాలను పాటిస్తూ నిర్వహించబడినటువంటి అల్ఫోర్స్ గణతంత్ర దినోత్సవ్ 2024 వేడుకలకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, వారు జాతీయ నాయకులు చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ఇతర దేశాలకు మార్గదర్శకమని, ఎంతో ప్రశంసనీయమైనదని అన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు విద్యార్థులు జాతీయ పతాక విశిష్టతను వివిధ పిరమిడ్ విన్యాసాల ద్వారా తెలిపిన తీరు ఆలోచింపజేసింది. సుమారు 200 మంది చిన్నారులు వివిధ దేశనాయకుల వేశధారణలో ఆన్‌లైన్‌లో ప్రదర్శించారు. ప్రాంగణంలో చేసిన నినాదాలతో దేశభక్తిని పెంపొందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆవార్డు ఆందుకున్న పెగడపల్లి ఎస్ఐ

**పెగడపల్లి - ప్రభాతవార్త :** విధులలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను పెగడపల్లి ఎస్ఐ సతీష్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాయంలో కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా, ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనభరిచి ఆవార్డు అందుకున్న ఎస్ఐ సతీష్‌ను మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినంధించారు.



## సుద్దపల్లి పాఠశాలకు కంప్యూటర్ వితరణ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని సుద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన అన్నవేణి సుమన్ రూ.24 వేయిల విలువగల కంప్యూటర్‌ను పాఠశాలకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల అవసరాలకు కంప్యూటర్‌ను దానం చేసిన సుమన్‌ను గ్రామ ప్రజలు అభినంధించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరేళ్ల హారిక గంగాధర్, ఎంపిటీసీ సభ్యులు సింగసాని విజయలక్ష్మీ స్వామి, ఉప సర్పంచ్ గంగాధర్, మాజీ పాఠశాల కమిటి చైర్మన్ భూమేష్, ప్రధానోపాధ్యాయులు శాంత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కరీంనగర్ నగరంలోని పారమిత విద్యాసంస్థలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులచే వేయబడిన పిరమిడ్‌లు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రసూన, వినోద్‌రావు, రాకేశ్, అనూకర్‌రావు, వియుఎం ప్రసాద్, హనుమంత రావు, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్విన్‌ట్రీ పాఠశాలలో గణతంత్ర్యదినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

భారత గణతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ ఆర్విన్‌ట్రీ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నరులు జాతీయ జెండాలను చేతబూని ప్రభాతభేరి నిర్వహించారు. పాఠశాలల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా చిన్నారులు స్వాతంత్ర్య సమరయోదుల వేషధారణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా రమణరావు, పాఠశాల డైరెక్టర్ బి.విజయలక్ష్మి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శాతావాహన విశ్వవిద్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

శాతవాహన విశ్వావిద్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉపాకులపతి ఆచార్య మల్లేష్ సంకసాల జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. విశ్వావిద్యాలయం సాధించిన ప్రగతిని వివరించారు. తన పదవికాలంలో విశ్వవిద్యాలయంకు యూజీసీ 12(బీ) హోదా రావడం జరిగిందని, అందువల్ల రాబోయే కాలంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మరిన్ని అభివృద్ధి పథకాలు వస్తాయని, అందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఎగుర వేసిన మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్

మంథని - ప్రభాతవార్త

75వ ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ ఎదురుగా ఉన్న కాంగ్రెస్ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అవిష్కరించారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు కొనియాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రా ష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీట ఎన్నికల సమమంలో చెప్పిన విధంగా ఆరుగ్యారెంటీ పథకాలను వందరోజుల్లో అమలు చేస్తుందన్నారు. తెలంగాణ ర్యాష్టం అన్నివిదాలుగా అభివృద్ది చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబు అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ఆయన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



పట్టణ అద్యక్షుడు పోలు శివ, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్, కౌన్సిలర్లు చొప్పకట్ల రమ సురేష్‌రెడ్డి,చొప్పకట్ల హన్మంతరావు కాం గ్రెస్ నాయకులు జమీల్‌అహ్మద్, గోటికార్ కిషన్, పర శ్రవేన మోహన్‌యాదవ్, తోకల మల్లేశ్, నూకల బానయ్య, ఆర్ల నాగరాజు, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొనా న్నరు.

# మంథని వార్త

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మంథని - ప్రభాతవార్త



75వ ఘనతం త్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మంథనిలో ఘనంగానిర్వహంచారు. మంథని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ మల్లికార్జున స్వామి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా మంథని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హనుమనాయక్, తాహసల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ రాజయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కిరణ్, బస్‌డిపోలో డిఎం రాజశేఖరం, అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయలంలో ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్‌బాబు వ్యక్తి గత సహాయకుడు ఆకుల చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ జెండా గద్దె వద్ద అధ్యక్షుడు అయిలి ప్రసాద్, బిజెపి జెండా వద్ద బూడిద తిరుపతి, బిఆర్ఎస్ జెండా వద్ద మండలఅధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్,స్వర్ణకార సంఘం వద్ద అధ్యక్షుడు మోదుపురం విజయ్ కుమార్‌తో పాటు వలువురు జాతీయ జెండాలను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే సమ్మె విజయవంతంకై గోదావరిఖనిలో బైక్ ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని గోదావరిఖనిలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, మెయిన్ చౌరస్తాలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి నరేష్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు రాజేందర్, ఎఐఎఫ్‌టియు నాయకులు రాములు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రజలకు, కార్మికులకు, రైతులకు చేసిన మేలు ఏమీ లేదని, చెప్పుకోవడానికి, చేసిన అభివృద్ధి కూడా ఏమీ లేక రాబోయే ఎన్నికల్లో రాముని పేరుతో గెలవాలని చూస్తుందని అన్నారు. ప్రజలు, కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఫిబ్రవరి 16న జరిగే కార్మిక సంఘాల సమ్మె, భారత్ బంద్ కార్యక్రమంలో అన్ని వర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మినారాయణ, రామన్న, రవి, సాగర్, విశ్వనాథ్, ఎం.దుర్గయ్య, కె.మొగిలి, ఎన్‌సి బాబు, టి.రాంకీ, ఎడ్ల రవి కుమార్, ఎన్.రాజేందర్, కె.ఎల్లయ్య, సాంబయ్య, ప్రసాద్, మోహన్, రత్న కుమార్, యాకయ్య తదితరులున్నారు.

## జాతీయ జెండా గద్దెను నిర్లక్ష్యం చేసిన డాక్టర్

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జరిగిన ఘనతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా గద్దెను అవమానకర రీతిలో డాక్టర్ సృజన్ ఉంచారని గ్రామ ప్రజలు ఆరోపించారు. ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గద్దలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సుందరంగా ముసా ్తబు చేయాల్సిన వైద్యుడు నిర్లక్ష్యంగా వదిలేసి జెండా గద్దెకు ఏలాంటి రంగులు వేయకుండా పాత గద్దెపైననే జాతీయ జెండాను ఎగురవేయటంపైన గ్రామస్తులు నిలదీశారు. ఇదిలా ఉండగా వైద్య సిబ్బంది వద్ద నుండి ఒక్కొక్కరి నుండి రూ. 1,500 వసూలుచేసి రామప్ప, లక్నవరం,మేడారం టూర్‌కు తీసుకెళ్లాడని జాతీయ జెండా విష్కరణపైన చిత్తశుద్ది లేకుండా టూర్లపైన శ్రద్ద చూపటాన్ని గ్రామస్తులు ఖండించారు. ఆసుపత్రి అభివృద్దికి మంత్రి నిధులు మంజూరు చేస్తే తాము జెండా గద్దెకు రంగులు వేస్తామని డాక్టర్‌నిర్లక్ష ్యంగా సమాదానం చెప్పటంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రచ్చపల్లి గ్రామంలో ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



75వ ఘనతంత్ర దినోత్సవవేడుకలను పురస్కరించుకుని మండలంలోని రచ్చపల్లి గ్రామంలో సర్పంచ్ కనవేన శ్రీనివాస్ ఆధ్వర్యంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయితీ కార్యాలయం జాతాయ జెండాన అవిష్కరించిన అనంతరం సర్పంచ్ పాలకవర్గం సభ్యులతో పాటు అంగన్‌వాడీ ఉద్యోగులను, ఆయాను వివిధ వర్గాలకు చెందిన వారిని శాలువతో సనా ్మనించారు. ఈ సందర్భంగా రచ్చపపల్లి గ్రామ సర్పంచ్‌గా 5సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా గ్రామాభివృద్ధికి సహాకరించిన అన్ని వరా ్గలవారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌తో పాటు ఉపసర్పంచ్ గుర్రం సదానందం,వార్డు సభ్యులు అషాడపు సురేష్, కొల్లూరి బాగ్య,వడ్లకొండ సునిత, డీలర్ మల్లీశ్వరి, బిఆర్ఎస్ నాయకులు సల్పాల మల్లేష్, నల్లగొని లింగయ్య, గుర్రం దేవరాజు, సుధాకర్,సింగనవేని కుమార్,అయిలి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# గాయపడ్డ కార్మికున్ని పరామర్శించిన సింగరేణి సిఅండ్ఎండి

- కుటుంబ సభ్యులను ఓదార్చి ఆరోగ్య పరిస్థితులపై భరోసా
- మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచనలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం 1 ఏరియాలోని జిడికె 2వ ఇంక్లయిన్‌లో సోమవారం ఉదయం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డిని సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం గురువారం రాత్రి 8గంటలకు పరామర్శించారు. కుటుంబ సభ్యుల కోరిక మేరకు సికింద్రబాద్ యశోద ఆసుపత్రిలో ఆయనకు సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. మొదటగా ఐసియులో ఉన్న సమి ్మరెడ్డిని కలిసి త్వరలోనే కోలుకుంటావని మనో ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం వైద్యం అందిస్తున్న డాక్టర్ల బృందంతో మాట్లాడారు. యశోద ఆసుపత్రి ఎండి జిఎస్.రావుతో ఫోన్‌లో మాట్లాడి మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఆ తరువాత సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను కలిసి



ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని, ఖర్చుకు వెనకాడకుండా మెరుగైన చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, అన్ని విధాలుగా అండగా ఉంటామని, త్వరలోనే సమ్మిరెడ్డి పూర్తి కోలుకుంటారని భరోసా ఇచ్చారు. సమ్మిరెడ్డికి అందుతున్న వైద్య సేవలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని డివైసిఎంఓ డాక్టర్ బాల కోటయ్యను ఆదేశించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో అండగా నిలిచిన యాజమాన్యానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇందులో ప్రధానంగా కలెక్టర్ చేతుల మీదుగా పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు, డిఇఓ మాధవి, వ్యవసాయ శాఖ ఎడి ఆదిరెడ్డి, మైనారిటీ అధికారులు రవూఫ్‌ఖాన్, మహ్మద్ మెహరాజ్, జడ్పి సిఇఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ యాకుబ్, కలెక్టర్ ఎఓ శ్రీనివాస్, తహశీల్దార్ ప్రకాష్, అధికారులు జాహిద్ పాషా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ



సందర్భంగా కలెక్టర్ వారి సేవలను అభినందిస్తూ, భవిష్యత్‌లో కూడా ఇదే విధంగా కొనసాగాలని సూచించారు.

# ఘనంగా 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల కేంద్రాలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. డివిజన్ కేంద్రంలో పలు ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్ కార్యాలయాల్లో, పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు పలువురు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని వందేమాతరం యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ఎగురవేసి జాతీయ గీతాలాపాన చేశారు. అలాగే పట్టణంలోని ఖాదీ ఆవరణలోని గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, ఖాదీ బోర్డు చైర్మెన్ కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌లు పూలమాలలు వేసి గాంధీకి ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయగీతాలాపన చేశారు. పట్టణంలోని చావిడి వద్ద అంబేద్కర్ విగ్రహాంకు మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ పూలమాల వేసి జాతీయ గీతాలాపాన చేశారు. అలాగే పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బొయినపల్లి చంద్రశేఖర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే పట్టణంలోని ఎస్సారెస్పి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన గణతంత్ర్య వేడుకల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పాల్గొని చిన్నారులకు బహుమతులు అందజేశారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ శ్రేణులు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్ జాతీయ జెండాను ఎగువేసి జాతీయగీతాలాపన చేశారు. అలాగే మెట్‌పల్లి మార్కాజి ఇంతే జామి కమిటి మిల్లత్ ఏ ఇస్లామియా ఆధ్వర్యంలో అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా జాతీయ జెండాను ఎగువేసి జాతీయగీతాలాపన చేశారు.అలాగే పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో, ప్రైవేట్ సంస్థల్లో, సంఘాల్లో పలువురు జాతీయ జెండాను ఎగువేసి జాతీయగీతాలాపన చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాగా పాఠశాలల్లో నిర్వహించిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్య క్రమాలు, నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ సిబ్బంది, బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, పాఠశాల యాజమాన్యం, కళాశాల యాజమాన్యం, ఆయా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



**మెట్‌పల్లి మండలంలో...**

మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో, మండలంలోని ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల ఆవరణలో, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఆధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి శుక్రవారం జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో, ఆయా సంఘాల్లో ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఆయా కార్యక్రమాల్లో గ్రామస్థులు, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో, మండలంలోని ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల ఆవరణలో, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఆధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి శుక్రవారం జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో, ఆయా సంఘాల్లో ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాని ఆలపించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆలరించాయి. ఆయా కార్యక్రమాల్లో గ్రామస్థులు, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో, మండలంలోని ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల ఆవరణలో, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఆధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి శుక్రవారం జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో, ఆయా సంఘాల్లో ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాని ఆలపించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఆయా కార్యక్రమాల్లో గ్రామస్థులు, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.
గోదావరిఖనిలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం జరిగాయి. అడ్డగుంటపల్లిలోని ఆల్ ఇన్ఫ్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో స్థాని జిఎం ఆఫీస్, జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో అంగరం వైభవంగా వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం చింతల శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, గీతాలాపన చేసి, ఎస్‌అండ్‌పిసి సిబ్బంది మార్చ్ పాస్ట్ పరేడ్ ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ సంవత్సర వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతిలో మనవంతు కర్తవ్యాన్ని చాటుకోవాలని అన్నారు. అందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, వివిధ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయ, సహకారాలతో నగరంలో అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, నగునూరి సుమలత రాజు, జనగామ కవిత సరోజిని, జంగపల్లి సరోజన, డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్ రావు, ఎస్ఇ చిన్నారావు, అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, సూపరింటెండెంట్ మనోహార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 46వ డివిజన్‌లో జరిగిన వేడుకల్లో సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.



## కన్న ఊరు రుణం తీర్చుకోవాలని...

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామానికి చెందిన పన్యాల లక్ష్మారెడ్డి బడి బాగు కోసం ముందుకొచ్చి ఊరుపై ఉన్న మమకారాన్ని చాటారు. ఈ మేరకు గ్రామంలోని ప్రైమరీ స్కూల్‌కు లక్ష రూపాయల విలువజేసే ఐటమ్స్‌ను అందజేశారు. అమెరికాలో ఉద్యోగ రీత్యా సెటిల్ అయ్యి, తానా అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి ఉదాతరను పలువురు గ్రామస్తులు, టీచర్లు, విద్యార్థులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గంప రాజేందర్, సర్పంచ్ రంగయ్య, ఉప సర్పంచ్ బాపు రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ తిరుపతి, ఫ్యాక్స్ డైరెక్టర్ ప్రమీల, ఉపాధ్యాయుడు వెంకటేష్, కార్యదర్శి హరిత, యాదవ సంఘం ప్రెసిడెంట్ ఎల్లయ్య, రవి, జలంధర్, జూపల్లి శ్రీనివాస్, ఎల్లయ్య, వసన రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలో శుక్రవారం ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు జరిగాయి. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జెండా ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంపై కమిషనర్ అన్వేష్ కుమార్ జెండాను ఎగురవేశారు. బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయం వద్ద ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ చౌక్‌లో బిఆర్ఎస్ నాయకులు జెండా ఆవిష్కరించారు.

## రాజన్న ఆలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణాధికారి కార్యాలయంపై రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సంబంధించిన సంస్కృత కళాశాలలో త్రివర్ణ పథకాన్ని ఈఓ కృష్ణ ప్రసాద్ ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, ఎస్‌పిఎఫ్ పోలీసులు, రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాలు

వేములవాడ, ప్రభాతవార్త.
వేములవాడ ఏరియా దవఖానాలో పలు విభాగాలలో విధులు నిర్వహిస్తున్న వారికి 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అంకిత భావంతో పని చేస్తున్న సేవలను గుర్తించి ఈ ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రణతి, టి.నాగరాజు, సూపరింటెండెంట్ ఇన్‌చార్జి అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్, సీనియర్ అసిస్టెంట్ గోపి, నర్సింగ్ ఆఫీస్ భాగ్యలక్ష్మి ఉన్నారు.

## యువత సరైన దారిలో నడిస్తేనే దేశ ప్రగతి

వేములవాడ, ప్రభాతవార్త.



దేశ జనాభాలో యువతే అధికం... వారు సరైన దారిలో నడిస్తేనే దేశ ప్రగతి ఉజ్వలమవుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆలయన పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు చేసే ప్రతిజ్ఞ.. నేర్చుకున్న విలువలు బడి వరకే పరిమితమవుతున్నాయని, వాటిని పాటించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, దేశ భక్తులుగా తయారు చేయాలని సూచించారు. గణతంత్ర దినోత్సవం రోజు మాత్రమే రాజ్యాంగ స్ఫూర్తిని పఠించుకొని మిగతా రోజుల్లో వదిలిస్తే ప్రయోజనమేముందని, నిత్య స్ఫూర్తి కలిగేలా వ్యక్తి నిర్మాణం జరగాలని అన్నారు. యువత విలువలతో ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సమాజం మారాలంటే మార్పు మన నుంచి మొదలవ్వాలని, అప్పుడే రాజ్యాంగ స్ఫూర్తికి అర్థం, పరమార్థం ఉంటుందని అన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంథాలయంల ఆవరణలో అడిషనల్ కలెక్టర్ పూజారి గౌతమి జాతీయ పతకం ఆవిష్కరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత గొప్ప రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలకు కట్టుబడి, స్వేచ్ఛ సమానత్వం, సోదర భావంతో జీవిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాపాలకులు కముటం మల్లయ్య, మాధవి, సిబ్బంది, సాయి, మహేష్, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

**బెటాలియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ..** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్‌లోని 17వ బెటాలియంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ శ్రీనివాస్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ మాట్లాడుతూ పలువురు విద్యా వేత్తలు, న్యాయ నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులతో ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. భారత దేశానికి రూపొందించేందుకు 2రెండు సంవత్సరాలు 11 నెలల 18 రోజులు పట్టిందన్నారు. అంబేద్కర్ నేతృత్వంలో డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందడం జరిగిందని అన్నారు. భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియం అసిస్టెంట్ కమాండెంట్ జయప్రకాష్ నారాయణ, పార్థసారథి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శైలజ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

**మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర దినోత్స వేడుకలు ..** మున్సిపల్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతన్ని ఆలరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.



**బిఆర్ఎస్ భవనంలో గణతంత్ర దినోత్స వేడుకలు ..** రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు బొల్లి రామోహన్, గూడూరి ప్రవీణ్, మంచె శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

**గాంధీచౌక్‌లో జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ..** గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గాంధీచౌక్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం ఆలరించారు. ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, మున్సిపల్ కమిషనర్ అయాజ్, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్‌లో
## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం వేడుకలు జరిగాయి. కరీంనగర్‌లోని పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్, కమీషనరేట్ పరిపాలన కార్యాలయం(సిపిఓ) వద్ద అడిషనల్ డిసిపి(పరిపాలన) సి.రాజులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో కమీషనరేట్‌లోని పోలీసు ఉన్నతాధికారులు, మినిస్టీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు నిబద్ధతతో, ధైర్యంగా క్రమశిక్షణతో సమర్ధవంతంగా పని చేయాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పోలీసులు నిబద్ధతతో, ధైర్యంగా క్రమశిక్షణతో సమర్ధవంతంగా పని చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిథిగా సిపి పాల్గొన ఆనరు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ పోలీసు విధులు సమర్ధవంతంగా, డ్యూటీ మైండ్‌తో, ధైర్యంగా నిర్వహించి, ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. డిసిపి స్థాయి అధికారుల నుంచి హోంగార్డు స్థాయి అధికారి వరకు గత సంవత్సర కాలంలో ఎదురైన సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో కష్టపడి పని చేస్తారని రాష్ట్ర స్థాయిలో మంచి పేరుందని, మరల ఆ పేరును కొనసాగించేలా మంచిగా విధులను నిర్వహించాలని అన్నారు.



ఈ సందర్భంగా రామగుండం కమిషనరేట్ ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** 75 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, కార్యాలయ అధికారులకు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించాలని అన్నారు. ఎందరో త్యాగధనుల ఫలితమే గణతంత్ర దినోత్సవం అని వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి అని వారి త్యాగ ఫలం ద్వారా మనం ఈ రోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్ర్యంగా జీవిస్తున్నామని తెలిపారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సమాజంలో ఏ విలువలకు కట్టుబడి ఉండాలి అనేది రాజ్యాంగంలో రూపొందించబడింది తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలతో మన రాజ్యాంగం రూపొందించబడింది అని ఈ యొక్క రాజ్యాంగానికి కట్టుబడి ప్రతి ఒక్క చట్టం అమలు చేయబడుతుంది అని తెలిపారు. ఈ చట్టాలను అమలు చేసే బాధ్యత అందరికంటే ముందుగా పోలీస్ డిపార్ట్మెంట్‌పై ఉందని కాబట్టి ఈ యొక్క విలువలను మరొకసారి గుర్తు చేసుకుంటూ ఈ యొక్క విలువలకు కట్టుబడి చట్టాలను అమలు చేస్తామని, జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ప్రభాకర్‌రావు, భీంరావు, జనార్ధన్‌రెడ్డి, డిఎస్పీలు రవీంద్రకుమార్, వెంకటస్వామి, సురేష్, రంగారెడ్డి, సిసిఎస్, ఎస్బీ ఇన్స్పెక్టర్‌లు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఆర్ఐలు జానీమియా, రామకృష్ణ, వేణు, ఆర్ఎస్ఐలు హెడ్ క్వార్టర్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్యాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**మల్యాల, ప్రభాత వార్త:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మల్యాల మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలతో పాటు ప్రైవేటు సంస్థలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. కాగా మండలానికి చెందిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, మల్యాల పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, మండల పరిషత్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ లు జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలకు అవార్డులను జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష చేతుల మీదుగా అందుకున్నారు. కాగా రామన్నపేట గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తీక్ష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కళా, క్రీడారంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానించి మెమొంటోలను అందజేశారు. రామన్నపేట టెన్త్ పరీక్ష సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, రిటైర్డ్ హెడ్ మాస్టర్ నరసింహా రెడ్డిలను కూడా ఈ సందర్భంగా సన్మానించారు.

## వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

- కొడుకును కోల్పోయిన తల్లిని ఓదార్చాల్సిన బాధ్యతగా ఒక తల్లిగా ఎమ్మెల్సీ కవితకు ఉండాలి
- రాజకీయ కక్షతో బిఆర్ఎస్ నాయకుడిని జైలుకు పంపారనడం హాస్యస్పదం
- వాస్తవాలు మాట్లాడితే ఎందుకు ఉలిక్కిపడుతున్నారు
- 2014కు ముందు మీ ఆర్థిక పరిస్థితి ఇప్పుడు ఉన్న మీ ఆర్థిక పరిస్థితి ప్రజలు గ్రహించారు
- పోలీసులు బిఆర్ఎస్‌పార్టీకి మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్
- పోలీసుల నిర్లక్ష్యంపై విచారణ చేపట్టాలి - పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** బిఆర్ఎస్ నాయకులు హబ్సీపూర్ సర్పంచ్ కేసు విషయంలో ఎమ్మెల్సీ కవిత వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ యువకుడి బలవన్మరణానికి కారణమై నేరారోపణతో జైలుకెళ్ళిన బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత వాస్తవాలు తెలుసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, బిఆర్ఎస్ నాయకులను పోలీసులు భయభ్రాంతులకు గురిచేసేలా పోలీసుల వ్యవస్థను వినియోగిస్తుందని పేర్కొనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని భావించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. గతంలో బిఆర్ఎస్ నాయకులు ప్రవర్తించిన తీరుకు ప్రజలు ఏ తీర్పు ఇచ్చారో అందరికి తెలిసిందేన్నారు. నిరుపేద నిరుద్యోగ యువకుడి ఇంటిపై ముగ్గురు వ్యక్తులు దాడి చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదు. మా మీద ఫిర్యాదు చేస్తారా అని వారు భయభ్రాంతులకు గురి చేశారు. పోలీసులు తక్షణమే స్పందించి ఉంటే యువకుడు బలవన్మరణానికి పాల్పడేవాడు కాదని అన్నారు. హబ్సీపూర్ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ఉపసంహరించుకోవాలని ఫోన్‌చేసి, బెదిరించి, భయభ్రాంతులకు గురిచేశాడు. ముగ్గురు వ్యక్తులతో పాటు, సర్పంచ్ చంపుతామని బెదిరించడంతో తన కుమారుడు బలవన్మరణానికి పాల్పడ్డాడని బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు నలుగురిపై గతేడాది అక్టోబర్ 1 కేసు నమోదు చేశారు. అక్టోబర్ 14న ముగ్గురిని రిమాండ్‌కు తరలించి, సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి పరారీలో ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీకి ఫ్రెండ్లీ పోలీసు కాబట్టే నేరం నిర్ధారణ జరిగినప్పటికీ సర్పంచ్ పరారీలో ఉన్నట్లు చూపారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి గ్రామంలో తిరుగుతూ చురుకుగా పనిచేశారు. గ్రామంలో తిరుగుతున్నప్పటికీ పోలీసులు అరెస్టు చేయకుండా, పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఒక తల్లి ఆవేదన తెలియదా కవితకు అని ప్రశ్నించారు. గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకోండి ప్రశ్చాతాపంకు మించిన శిక్ష లేదని యేసు ప్రభువు చెప్పినట్లుగా పొరపాట్లను సరిదిద్దుకొని ప్రశ్చాతాపం పొందాలని హితవు పలికారు. సర్పంచ్‌ను అదుపులోకి తీసుకోకుండా పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం వహించారు. ఎందుకు పరారీలో ఉన్నట్లు పోలీసులు చూపెట్టారో విచారణ చేపట్టాలని ఎస్పీకి లేఖ రాస్తామన్నారు. పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం చేశారో ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేయడం కాదు ఎస్పీ విచారణ చేపట్టాలని నేనే డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పలాస సందయ్య కాంగ్రెస్ నాయకులు జున్ను రాజేందర్, దామోదర్‌రెడ్డి, చందారం కిషన్‌రావు, సురేందర్, గిరి నాగభూషణం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి, వాంద్‌పాషా పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో 75వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ హాజరు కాగా పాఠశాల స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్‌తో స్వాగతం పలికి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి, వివిధ దేశాల గొప్ప గొప్ప విధానాలను అన్నింటిని క్రోడీకరించి, తయారు చేసిన మన భారత రాజ్యాంగం సూత్రాలను మనమందరం కూడా తప్పకుండా పాటించి, మహానీయుల ఆశయాలను నెరవేర్చేలా మన దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలపాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఆటల పోటీ విజేతలకు కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ బహుమతులు ప్రదానం చేశారు. కలెక్టరేట్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, నవీన్, నాసియా, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, వాణిజ్య వ్యాపార సంస్థలతోపాటు రాజకీయ పార్టీ కార్యాలయాల వద్ద వేడుకలను అట్టహాసంగా నిర్వహించుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శేఖర్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జనగామ శరత్ రావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గణేష్, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, రాజీవ్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, వివేక నంద విగ్రహం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు, అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అన్ని కుల సంఘాల, యువజన సంఘాల వద్ద అధ్యక్షులు జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా నవ్యజ్యోతి, మహర్షి, రాఘవేంద్ర, బాల మిత్ర విద్యా సంస్థల విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషాదారణలతో పట్టణ కేంద్రంలోని పురవీధుల గుండా త్రివర్ణ పథకాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్ల అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పాల్గొని జెండా అవిష్కరించారు. స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్‌రావు, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, గడ్డం నాగరాజు, గ్రామ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జ్ గుర్రం కిరణ్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, ఉపసర్పంచ్ నెల్లి మురళి, బిఆర్ఎస్ నాయకులు ఉండింటి శ్యామ్సన్, బోడ రాజశేఖర్, దండుబోయిన శేఖర్, దండు రాములు, కొత్తకొండ నాగయ్య, పున్నం మహేష్, దామ బాలకృష్ణ, రాచకట్ల వెంకటస్వామి, నాయకులు పాల్గొన్నారు.

# రాజన్న మహిళా గ్రూప్ సభ్యులు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వేములవాడ, ప్రభాతవార్త:** 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని మహిళా మణులు దేశ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ముదిరాజ్ వీధికి చెందిన రాజన్న మహిళా గ్రూప్ సభ్యులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగి పిల్లి నర్సయ్య ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానీయుల చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ్ళా గ్రూప్ సభ్యురాలు దైత లత సతీష్, ఎంబెరి మమత, అరుణ, సులోచన, భారతి, మంజూల, సంధ్య, నమిక, రేణుక, ఎల్లవ్వ, రేఖలతోపాటు ప్రజలున్నారు. వేడుకల సందర్భంగా చిన్నారుల వేషాధారణ ప్రత్యేకంగా ఆకట్టుకుంది.

# ముస్తాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండల కేంద్రంలోని టియుడబ్ల్యూజె అనుబంధ ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అబ్రమేని దేవేందర్ తోటి పాత్రియేకులతో జాతీయ జెండాను ఆవిష్కరించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల్లో తయారు చేసి, 1949 నవంబర్ 29న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద అనుమతి పొంది భారత పౌరులకు లౌకిక, సార్వభౌమాధికార, సర్వసత్తాక రాజ్యాంగంగా మనకు అందించారని, ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల హక్కులను విఫులంగా వివరించారని, వారి సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్స్, నోట్ బుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో పాత్రికేయులు, అధికారులు, ప్రధానో పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు తూటి రఫీ, తాటిపాముల శంకర్, గోస్కుల రమేష్, లక్కం ప్రభాకర్, బోడ రత్నాకర్, కోల విజయ్ గౌడ్, గాదం శ్రీనివాస్ తదితరులున్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓలు లచ్చాలు, తహవీల్దార్ కార్యాలయంలో వెంకట లక్ష్మి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు జెండాలు ఆవిష్కరించి, సంబురాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస, వైస్ ఎంపిపి జంగటి అంజయ్య, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన ఎంపిటిసి



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో చిన్న లింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ఎంపిటిసిని పలువురు అభినందించారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు, మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓదెలలో రెపరెపలాడిన మువ్వెన్నల జెండా



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెలలో మండలంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎంపిడివో జి. సత్తయ్య, పోత్కపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ ఎస్. శ్రీధర్, ఎస్‌ఆర్‌ఎస్‌పి కార్యాలయం వద్ద డిఈ భాస్కర్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపిఎం లత మంగేశ్వరి వివిధ ప్రభుత్వం కార్యాలయం వద్ద సంబంధిత అధికారులు వివిధ గ్రామపంచాయతీల వద్ద గ్రామ సర్పంచులు వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు, పలు కుల సంఘాల ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు జాతీయ జెండాలు ఎగురవేసి జాతీయగీతం పాడారు. పలువురు అధికారులు గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, జడ్‌పిటిసి గంట రాములు యాదవ్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడకుంట లక్ష్మీ చిన్నస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 9 జీపిఏ సాధించిన విద్యార్థికి పదివేల నగదు అందజేసిన బిఎస్‌పి ఇంచార్జీ దాసరి ఉష



**ఓదెల, ప్రభాత వార్త:**
75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓదెల మండలం కనగర్తి గ్రామంలో దాసరి పద్మ హనుమయ్య జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రాజ్యాంగం యొక్క విలువలను తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి, కరీంనగర్ పార్లమెంట్ బిఎస్‌పి పార్టీ ఇంచార్జీ దాసరి ఉష మాట్లాడుతూ....... దాసరి పద్మ హనుమయ్య జడ్‌పిహెచ్‌ఎస్ కనగర్తి లెక్క ప్రతి పాఠశాల తయారు కావాలంటే రాజకీయాలతోనే సాధ్యమవుతుందని, అలాంటి రాజకీయ నాయకులను ఓటుతోని మనమే ఎన్నుకుంటామని, అలాంటి అమూల్యమైన ఓటు అమ్ముకోవద్దని, భారతదేశం యొక్క భవిష్యత్తు ఈ చిన్నారుల భవిష్యత్తేనని, ఓటు విలువలను తెలుపుకుంటూ అదే విధంగా ఉన్నత చదువుల ప్రతి సంవత్సరం 9 జీపిఏ కంటే ఎక్కువ సాధించిన వారికి 10000 బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని, ఈ సంవత్సరం కూడా 9.0 జీపిఏ కంటే ఎక్కువ సాధించిన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని పెద్ద కంపెనీలు పెట్టి మన గ్రామానికి తిరిగి మేలు చేసి గ్రామంలో పేదరికం లేకుండా చేయాలని తాము అందించిన 10000 రూపాయల బహుమతి ని విద్యాకు ఉపయోగించుకోవాలని చెప్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆరెల్లి సరోజ మొండయ్య, మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి లక్ష్మణ్ కోట సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పాల్గొన్న అదనపు కలెక్టర్ బిఎస్ లత,విద్యార్థులకు నోటు బుక్కులు,పెన్నులకు పంపిణీ చేసిన కలెక్టర్.జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్.



## క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### జడ్పిటిసి నాగం కుమార్



**చందుర్తి, ప్రభాతవార్త.**
క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపురి బాలు నిర్వహిస్తున్న ఆది శ్రీనన్న వాలీబాల్ టోర్నమెంట్‌ను జడ్పిటిసి నాగం కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలు టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయని అన్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన గద్దెరాశి శ్రావణ్ టీంకు మొదటి బహుమతిగా 5వేల రూపాయలు, రెండో బహుమతిగా కత్తి పవన్ టీంకు 2500 రూపాయల నగదుతోపాటు షీల్డలను సాయంత్రం అందజేశారు. టోర్నమెంట్‌ను నిర్వహించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపురి బాలును క్రీడాకారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతికుంట జలపతి, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాంరెడ్డి వెంకట్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, నాయకులు పుల్లూరి తిరుపతి,మల్యాల నర్సయ్య, ఏరెడ్డి వెంకట్ రెడ్డి, నేతికుంట తిరుపతి, సంకోజీ హరీష్, క్రీడాకారులు హేమంత్, అజయ్, ప్రశాంత్, భూమేష్, శ్యాం, గోవర్ధన్, తిరుపతి, నితిన్, అరవింద్ పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

### ప్రాజెక్టు వర్క్ చేయలేదని ఉపాధ్యాయుల ఆగ్రహం
### మనస్థాపం చెంది పురుగుల మందు తాగిన విద్యార్థిని



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
పదవ తరగతి విద్యార్థిని ప్రాజెక్టు వర్క్ చేయలేదని ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన జగిత్యాల మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది.బాధితుడు గాదె సురేష్ కథనం ప్రకారం జగిత్యాల పట్టణంలోని ధర్మపురి రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాలలో తన కూతురు 10వ తరగతి చదువుతున్నదని రెండు రోజుల క్రితం ప్రాజెక్టు వర్క్ చేయలేదని క్లాసులో ఉపాధ్యాయుడు ఆగ్రహం వ్యక్తం చేయడంతో మనస్థాపన చెందిందన్నాడు.శుక్రవారం రోజున గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉదయం స్వగ్రామం అనంతరం నుండి స్కూల్‌కు వెళ్లామని తెలుపగా అంతలోనే ఇంటిలో కెళ్లి మామిడితోటకు వాడే పురుగుల మందు తాగింది.వెంటనే జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతుందని పేర్కొన్నారు.

## ఇందిరాభవన్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా కేంద్రం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసం ఇందిరాభవన్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,జగిత్యాల పట్టణంలో జగిత్యాల ఫ్రూట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలతో పాటు ఆయా కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లగిశెట్టి భూపతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రామోహన్, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ గోరినేని నారాయణరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటి, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాలలో అధ్యక్షులు మహ్మద్ హమీద్, పాపగారి వెంకటస్వామిగౌడ్‌లతో పాటు మండల పరిధిలోని పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు వివిధ రాజకీయ నాయకులతో వేసిన వేషాధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మహిళ సమైక్య కార్యాలయంలో జెండా ఆవిష్కరించే క్రమంలో జాతీయ జెండా మొరాయించింది. జెండాను కిందకి దించి మళ్లీ ఎగురవేశారు.

## పది ఏళ్లలో అన్ని రంగాలలో ఎంతో ప్రగతి

### జెండా ఆవిష్కరణలో నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గత 75 సంవత్సరాలలో జరిగిన ప్రగతిలో గత 65 ఏళ్లలో జరుగని ప్రగతి, గత పది ఏళ్లలో రాష్ట్రంలో అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి జరిగినట్లు నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార వ్యవసాయ కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ పరంగా రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు, నీళ్లు, విద్యుత్, కొనుగోలు కేంద్రాల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అన్ని రంగాలలో అభివృద్ధితో పాటు ధాన్యాగారంగా దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ పేరొందినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం వేసిన ప్రగతి బాటను కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం రైతులకు, ప్రజలకు అవసరమయ్యే విధంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధికి తమవంతు సహకారం ఉటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో కార్యదర్శి రాజిరెడ్డి సెస్ డైరెక్టర్ గోరినేని నారాయణరావులతో పాటు సింగిల్ విండో సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని తాహశీల్‌చౌరస్తా వద్ద ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు.అనంతరం తాహశీల్ చౌరస్తాలోరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ గజమాల వేశారు.

